The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శని వారము ప్రకటింపబడును
హైదరాబాదు దక్కన్

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౭ { శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం|| ఆషాఢ శు|| ౧౦ బుధవారము 18-7-32 { సంచిక ౨౦

గానవిద్య

లోకములో యోగికిని భోగికి సమానమగు సంతోషమిచ్చునదొకటి కలదనిన నట్టిదాని సంగీతమనియే చెప్పవచ్చును. ప్రపంచములో పశువుల వంటి మూర్ఖజంతువులును, క్రూరజంతువులును, పసిబిడ్డల వంటి జ్ఞానహీనులును, తేనె, పిల్లనగ్రోవి వూదుచున్నప్పుడు మేని వినుచు పశువులును, నాగస్వరము వూదునప్పుడు పడగలెత్తి వినుపాములును, జోలమొదలగు పాటలను తల్లిపాడగానే యేడుపుమాని విని హాయిగా నిదురించు పసిబిడ్డలును, గానరసమునకు మెలుగుచుండుట అందరకు తెలిసిన విషయమే. భగవంతుని గానమాధుర్యమునే గదా జనులు స్మరించి ఆయనను కృపకు పాత్రులగుచున్నారు. గానమును చవి తెలియనివారు యొక్క చెవిలేనివారే. చెవులుగలిగి వినలేనివారు మానవులుగా నెన్నదగరు, ఎట్లన,

సీ|| పసులకును పాములకు పసినిసువులకును
గానమానంద కరమని ఘనులు దెల్ప
నట్టి గానము దాసక్తి పుట్టనట్టి
మానవుడు మానవుడు గాడు మానుమండి||

ఏసంగతినయిన బోడిమాటలతో చెప్పుటకన్న పద్యరూపముగా నైనను, గానరూపముగా నైనను, చెప్పిన వినువారి మనస్సునకు బాగుగా నాటును. పాలింపదగిన వాంఛలనిడునాడి యాగకలములను, కాయగసరులను, మొసలి మహారణ్యంబున వసించుచు నెల్లకాలమును భగవన్నామ నిష్ఠాగరిష్ఠులై యుండు విశ్వామిత్రాది మహా ఋషులంతటి వారినే తమనిష్ఠలను గిష్ఠలను యావల గట్టిపెట్టించి తిరిగి పాలించిన విషయములకు దిప్ప గలుగుటకు సంగీతమునకు గాక మరిదేనికి శక్యమగును? రణరంగమున సైనికులను తమప్రాణముల తృణప్రాయముగ జూచునటుల వీరావేశులుగ జేసి మృత్యుముఖద్వారమునకు బురికొల్పునది సంగీతమే కదా! సంగీతమునందట్టి జగన్మోహన శక్తి గలదు

తొల్లి యొకకాలమున సంసారిక స్త్రీలు గానవిద్య నభ్యసించుటయే గాక, గానవిద్యను బహిరంగముగ సభలలో ప్రదర్శించుచుండెడి వారని మన మా చారిత్రములవలన తెలిసికొనగలము. పరిమండి యలసి వచ్చినప్పుడు మనోహరమగు ... బాధనొందు మనుజునకు ... గృహములు ... సంగీతవిద్య సంసారిణులు ... మహావిద్యకు ... స్త్రీలిట్టి విద్య నభ్యసించుట ... యున్నది. సంసారికస్త్రీలు సంగీతమును నేర్చుకొనుచున్న మనవారికి సంగీతమును ... వచ్చినప్పుడు ... లో, వైణికులో, ... గాయకులై ... దైవోత్సవాది పవిత్రకార్యములందు ... కొరకే ... దండే ... బులుసు ... స్త్రీ ...

గీ|| పాడు ...డేబూని పాటలు పాడించి
గనసు ... కలిగిలోనగు
... తైలి ...లాడించు
పెద్దలార! ... చిన్నపనులు||

...|| దేవోత్సవాది ...
... లంజ ... మేలో
భావుక ... ధరణి
గావించుట మేలొయొచగ ప్రార్థింతుర||

వ్యభిచారమే కులవృత్తిగ నవలంబించి తామెట్టి పనిచేయుచున్నను పురుష వశీకరణమే ప్రాధాన్యముగనెంచి దానికై ప్రయత్నించువారకాంతలు దేవోత్సవముల ... పాడినవి యెల్ల శృంగార రసపూరితములగు ... వారి నృత్యగీతాధికములవలన మన్మథావేశ పరవశులు గాక భక్తి పరవశులెట్లగుదురా? నుండుట యసంభవము. వివాహకాలమందు దంపతులకు నేకపత్నీవ్రతుండవై నీవును ఏకపతివ్రతవై నీవును చిరకాల మెడబాయకుడని దీవించి మహా పతివ్రతల చరిత్రమును బోధించుచు ... గుడిపెట్టుటుచే ... విసర్జించెదరు. మన సారిట్టి నీతి రహితమగు గానవిద్యకో ... చున్నంతవరకు ... నీతి ప్రవర్తన నొందుటయు, స్త్రీలయెడ ... గౌరవము హెచ్చుటయు నసంభవము. వ్యభిచారమునందు సంగీతము విముక్తి చెందినప్పుడే ... సంగీతమునకు యధిక గౌరవము ... కలుగనేరదు.

సంగీతవిద్య గౌరవ స్త్రీలు విసర్జించుటని కొందరభిప్రాయము, అట్లు కానేరదని కుత్సిక రితివ్విధము ... చెడినది

శా|| సౌకర్యంబుగ ... సంసారికస్త్రీలకే శోకేల? ... చెలువు ... శోధింపు ...
మిత్రా||

శా|| ఈ కాలంబున ... దిక్కే లేదు
నిక్కంబిదే, ... చదువు
లో నందంబులో యుక్తిలో, ...
లోవిలాస ... గోష్ఠి ...
లో, ... ప్రసంగములలో సం
సారులే మిన్నలై, ... పట్టిమగ
లకా వేశ్యాంగనావిషక్తి, జోకుండక నమ్మక
ట్టుబడ్డి ... ద్రోయుచున్నారిలన్||

కాబట్టి దేశక్షేమమును గోరు మహాశయులెల్లరు తాము వేశ్యలకు నిచ్చింపదలచిన ధనమును తమస్త్రీలకు ... నీగానవిద్య నభ్యసింపజేయుట యందును సంగీతవిద్యాపోషణమై గాయకుల ప్రోత్సాహపరచుట యందును వినియోగపరచి, గానవిద్యవలన నిజమైన ప్రయోజనమును మనదేశమునందభివృద్ధి నొందించుదురని మిక్కిలి నమ్ముచున్నాను.

ఇట్లు
కో. శివరామయ్య

అమెరికాయొక్క నిరుద్యోగ సమస్య

—

ప్రపంచములో, అన్నిటికన్న ద్రవ్యవంతమైన దేశ మమెరికాయని నిస్సందేహముగా చెప్పవలసి యున్నది. దేశములన్నియును బంగారమునకై అరచుచుండ మొత్తముబంగారములో, సగముభాగ మమెరికాయే నిలువచేసినది. భౌతిక సౌభాగ్యము నందేవిషయమునయినను అమెరికానుమించిన రాష్ట్రాభివృద్ధినుండేను కాని మహత్తుబడిగార ము ప్రభుత్వ సాధనము కలదు. అయినను అచట యెటువంటిచిరు నిరుద్యోగుల సంఖ్యకే! ప్రజాహిత సంఘములన్నియు ఈ నిరుద్యోగులకు గొప్పమొత్తముల నొసంగుటకు ప్రాతినిధ్య కాంగ్రెసునకు వారి ద్రికలిగించుచున్నవి. లేదోయుండో పది కోల దిగుండి మూడవలసివచ్చినా దీనినుండి విముక్తి బడయుటకై అప్పుడే అమెరికా గవర్నమెంటు చెప్పించుటకు విధానములు సూచింపబడెను. ప్రతినిధుల సమావేశము ఈ క్రింది మొత్తములను వ్యయపరచుట కంగీకరించినది.

జనరల్ రిలీఫ్బిల్లు	పౌ॥ 430, 000, 000
హూవర్ రిలీఫు	„ 600, 000, 000
వాగ్నరుబిల్లు	„ 60, 000, 000
యుద్ధభటుల బోనసు	„ 40, 000, 000
ప్రాస్పరటీబాంకు ఇష్యూ	„ 1,000,000, 000
వివిధములు మొ॥	పౌ॥ 2, 130, 000, 000

అనగా 3240 కోట్లరూపాయలు కేవలము నిరుద్యోగులను కాపాడుటకై ప్రత్యేకించవలయునని సూచింపబడినది. కాని ఖజానాలో మాత్రము ఇంత సంపాయిషీ లేదు కాంగ్రెసువారు మాత్రము పౌ 500, 000, 000, నుండి పౌ 700, 000, 000 వరకున్న లోటువచ్చునని రన్న సమ్మకము పెంతమాత్రమూ లేదు. దీనికి అంచనా పట్టిక క్రింద మీరు లోటు నట్లు కాన్పించుచున్నది. అటులనే జరిగినచో కొతలనాటికండికూడ బెట్టుకొనిన బంగారము, విదేశముల తోడ్పడ పట్టవలసివచ్చుచున్నది. అందుచే చాలామందికూడ పోవునవసరము పుట్టుచుండి ఇంటను బైటను, మోతిబరి తన నికి మోసము వచ్చునేమో? కాని హూవరుగారు జాతీయ ఖజానాకు అడ్డుకట్ట వలె నిలబడియున్నారు.

అర్థికస్థిరత్వమునకై ప్రాస్పరటీబాంకు ఇష్యూను, బోలుగో ప్పమొత్తమును (1, 000,000,000 పౌ,) నిరాకరించి తీరును. ప్రస్తుతపు మస్థితిని యెదుర్కొనుటకు 600,000,000 పౌనులు చాలునని అతనివిశ్వాసము. అంకెకల్లోలములుదయించునని యెంచబడుచున్నది. ఎనమిదవేల పాతసిపాయీల ను అణచుటకై వాషింగ్టనుపోలీసుకు సహాయము నర్పుటకు కొంత సైన్యము రప్పింపబడినది. 10,000,000 మంది నిరుద్యోగులై యున్నారట వారిపై ఆధారపడిన వారిసంఖ్య రెండుకోట్లున్నవి. దివాలాతీసినవైతుసంఖ్య కూడా రెండుకోట్లున్నదట. ముందేమిజరుగనున్నదో.

—

హూవరుగారు మనల నగౌరవ పరచెను

అందరు రాజీనామా నీయవలెను

మితవాద నాయకునకు

వి. వి. గిరిగారి జవాబు

వి. వి. గిరిగారు సర్ చమన్లాలు సెటల్వాదుగారికి ౩౧వ తేదీన పంపిన ప్రత్యుత్తరము యొక్క పూర్తిప్రతి.

సర్ చమన్లాలు గారికి, అయ్యా! తమనుండి నాకు తంతివార్తద్వారా పంపిన ఆహ్వానమునకు కృతజ్ఞుడను. నా నుండి ౧౫వ తేదివరకు మదరాసులో నా కార్యక్రమము యిదివరకే నిర్ణయింపబడి యున్నందున ౯వ తేదీని బొంబాయిలో మీరు ఏర్పాటుచేసిన రౌండుటేబులు సభ్యుల సభకు నేరాజాలను. సభ జయప్రదముగ జరుగవలెనని కోరుచున్నాను. మొదటిరెండు రౌండుటేబిలు సభల సభ్యులందరిపై యిప్పుడు పెద్దభారము వడినది. అరినెన్నుబు కసనంహరించు కొనవలెననియు, రాజకీయ ఖైదీలందరిని విచారణ యుండున్న వారిని మీరటు ఖైదీలు, కార్మికసంఘముల చర్యలనై నిర్బంధింప బడినవారిని సహా ఎట్టిషరతులులేక విడుదల చేయవలెనని కాయగోరవలసి యున్నది. అట్లు చేసిన గాని ఇండియాప్రభుత్వము వారు యీదేశములో శాంతినెలకొలుపజాలరు. మహాత్మాగాంధీగారు ఇండియాకుతిరిగి వచ్చినప్పుడు రాయబారములు నడుపవలెనని యే మనస్ఫూర్తిగ దలపెట్టియుండిరని నేను యెరుంగుదును ఇపుడిట్లు చేసినచో తొందరపడి అడ్డగిలినమీద గాంధిగారికి ప్రతిబంధకము కలిగెను. మీరు జయకరు, సప్రూ సేత్న, చింతామణి మున్నగు మితవాద నాయకులు యిప్పుడు ధైర్యము చూపి, సలహాసంఘము నందుగాని, యితరఉపసంఘములందు గాని, జాయింటు కమిటీయెదుట హాజరయిగాని, ఏవిధమగనయినను రౌండుటేబిలు చర్యలందు పాల్గొనము అని నిరాకరింపవలెను. సర్ శామ్యూలు హోరు గారు కామన్సు సభలోను యితర స్థలములలోను గావించిన ఉపన్యాసముల వలన భారతీయులందరిని అవమాన పరచిరి. రౌండు టేబిలు సభ్యులు యీయవమానమును భరించినచో భారతీయ ప్రతినిధులు ప్రజలు తమయందుంచిన విశ్వాసమునకు తగినట్లు ప్రవర్తింపలేదని భావిభారత చరిత్రయందు భిక్షింప బడగలరు.

ఇట్లు తమమిత్రుడు,
(సం) వి. వి గిరి

రాజమండ్రి స్వదేశీ ప్రదర్శనము

రాట్నం వక్కీపోటీలు

ఆచార్య పి సి రాయిగారు ౧౭వ తేదీవచ్చుదురు

రాట్నము వక్కీపోటీ పందెములు ౧౨,౧౩ తేదీలందు జరుపుటకు ఏర్పాటు చేయబడెను. గెలుపొందిన వారికి బహుమతులు, ప్రదర్శకులకు సర్టిఫికెట్లు ఒసంగబడును. ఆచార్య ప్రఫుల్లచంద్ర రాయిగారు ౧౭వ తేదీనవత్తురని విశదముగ తెలిసినది. వారు ౧౭వ తేదీ సభకు అధ్యక్షత వహింతురు. ఆనాడే పాకలి పోయెదరు. ఎల్లరు సభకు విచ్చేసి జయప్రదముగ జరిపింప ప్రార్థితులు.

బాలికల ఉన్నతపాఠశాల

విరాళములు

శ్రీయుత శ్రీపతి రంగయ్యగారు, (వడ్లబస్తీ) బహుమాన ప్రదర్శనోత్సవమునాడు ...గరూపాయలు దయచేసిరి. శ్రీయుత బాలరెడ్డిగారు (వడ్లబస్తీ) రు ౧౨ పాఠశాలకొరకు చెల్లించిరి.

పటములు

ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటిషు ద్వీపములు ఈ పటములను సుమారు హాలీ రు 30 ల వెలగలవానిని «ఒకఆంధ్రస్త్రీ విద్యాభిమాని» లాంగ్మన్సు గ్రీను అండుకంపెనీవారిద్వారా పంపియున్నారు. వీరి వద్ద నుండి కొన్ని కురిచీలును, మేజాబల్లలును రానున్నవి.

పై మహాశయు లందరకును కృతజ్ఞతాపూర్వక వందనములు.

నివేదికలు

గతవారమున బహుమాన ప్రదానో... సందర్భమున ప్రకటింపబడిన నాల్గవ వత్స... నివేదికలు, ముద్దులు మూటగట్టునట్లు ముద్రింపబడినవి. ఇంగ్లీషునందును, తెనుగునందును కలవు. గ్రంథాలయాధిపతులకును, ఇతర స్త్రీవిద్యాభిమానులకును ఉచితముగా పంపబడును. పోస్టేజి కొరకు అణాచీట్లు పంపుచు, ఏభాషలో నివేదిక కావలెనో వ్రాసినచో వెంటనే కమరుబందుద్వారా పంపబడును.

ద్వితీయాంధ్ర మహాసభానివేదిక

ఈ పుస్తకముకూడ కోరిన ఆంధ్రులకును, ఆంధ్రసంస్థలకును ఉచితముగా పంపబడుచున్నవి. గ్రంథము పెద్దదగుటవలన టప్పా వ్యయములకు గాను ఒక అణా నాలుగు పాయీలు మాత్రము పంపవలసి యుండును. దీనిని ప్రతి నిజాంరాష్ట్రాంధ్రుడును తప్పక చదువవలయును.

ఆంధ్రకుటీరము } సు. ప్రతాపరెడ్డి బి.ఏ.బి.ఎల్
రెసిడెన్సి } మా. హనుమంతరావు
హైదరాబాదు } కార్యదర్శులు

మాన్‌చెస్టర్ గార్డియన్ పత్రికకు
సి. యఫ్. ఆండ్రూస్‌గారి లేఖ

హిందూదేశపు నూతన రాజ్యాంగ సంస్కరణమున సర్ సామ్యూల్‌గారు అవలంబించిన పద్ధతిని నిరసించుచు సి. యఫ్. ఆండ్రూస్‌గారు మాన్‌చెస్టరుగార్డియన్ పత్రికకు లేఖను వ్రాసిరి. వైస్రాయిగా నున్నపుడు లార్డ్ యిర్విన్‌గారున్నూ, ప్రధానామాత్యుడుగా నున్న మాక్డొనాల్డుగారున్నూ చేసిన వాగ్దానములపై అపనమ్మకము కలుగవచ్చుననియు, జెయిలులో నున్న మహాత్మగాంధినిగాని కాంగ్రెసునుగాని పిలువవలసియుంటున్నదని ఫెడరల్ స్ట్రక్చర్ కమిటీ ఇంగ్లాడునకు రప్పింపబడలేదను సంశయముకూడ కలుగవచ్చుననియు సి. యఫ్ ఆండ్రూసుగారు అభిప్రాయపడినట్లు తెలియుచున్నది. హోరుగారి నూతన విధానము అసమ్మతమైనదిగా తోచుచున్నదనియు, యిట్టి విధానముగూర్చి సైమనుకమిషనువారి రిపోర్టులో ఆలోచించి యుండిరనియు ఆండ్రూసుగారు వ్రాయుచున్నారు.

న్యాయస్థాన వార్తలు

రాజధానీ నగరపు న్యాయస్థానము (ఫౌజ్దారీ బల్దా) యొక్క మొకటి ఇజ్లాసులో ఇప్పుడొక ముఖ్యమైన అభియోగము జరుగుచున్నది. హైదరాబాదు నగరములోని చన్నరాయని గుట్టయందు నివసించు శ్రీయుత చన్నమాచార్యులుగారును, వారి భార్యయును, మరియొక స్త్రీయును ఈ యభియోగమునందు నిందితులు. నేరము ఏమనగా వీరొక అబద్ధపు దత్తపత్రికను సృష్టింప జేసినారు కనుక శిక్షార్హులగుచున్నారని మొకద్దమా సర్కారువారి పక్షమున చాలాను చేయబడినది. ప్రభుత్వమువారి నగరపు కొత్వాలి బల్దా యొక్క కోర్టు ఇనస్పెక్టరుగారు పనిచేయుచున్నారు. నిందితుల పక్షమున మౌల్వీ ఖాజా అబ్దుల్ ...జీజగారును ఇంకను ఎందరో న్యాయవాదులు ... వకాలతునామాలు దాఖలు చేసి యున్నారు. నేటిదినము (రమహాలేవరు) ... యుండెను. నిందితులు స్వయముగా వచ్చియుండిరి. ఏవో మిసహ్లు రావలసి యుండినవి రానందున పని జరుగలేదు. ముందు పేషీ ౧౭ మహారేవరు ఏర్పడియున్నది. జనాబికి సాక్ష్యము హాజరు ఉంచవలసినదని న్యాయాధిపతి ఆజ్ఞ ఇచ్చియున్నాడు. కనుక ౧౭ తారీఖున ప్రభుత్వము పక్షమున సాక్ష్యము అరంభము కాగలదు.

ఈ కేసు చాల ముఖ్యమైనదగుటకు ఒక హైకోర్టు వకీలును ఇరువురు స్త్రీలును నిందితులుగా నుండుటయే తార్కాణము. ౧౭ తారీఖున జరుగు వార్తల వివరములు పత్రికా ముఖమున వెలువడు ఏర్పాటులు చేయబడినవి.

ఐరిషు సుంకములచట్టము

కామన్సుసభలో మూడవసారి ఆమోదింపబడుట

ఐరిషు ఫ్రీస్టేటు ప్రత్యేక సుంకముల చట్టమును మూడవసారి కామన్సుసభవారు ఆమోదించిరి. 220 మంది అనుకూలురుగను 30 మంది ప్రతికూలురుగ నుండిరి.

థామసుగారు చర్చను ముగించుచు ఇట్లు నుడివిరి:—ఐరిషు ఫ్రీస్టేటు శంకించుచున్న భూమి మొత్తముల తగాదాను తీర్చుటకు సామ్రాజ్య విచారణ సంఘమునకు తెలియచేతుమని లిఖితపూర్వకముగా డివెలరాగారికి నిన్న తెలియచేసితిమి. ఈతగాదాను అట్లా వాసభకు తెలియచేసెదమను సూచనను నేను ఆశ్చర్యము చెందుచున్నాడను. మనము ఒక సంగతిని మానుకొనవలెను. ఈతగాదాలోనికి డొమినియనులను దింపరాదు వారికీ విషయము సంబంధించదు. డివేలరాగారు సామ్రాజ్య విచారణసంఘమున అంగీకరించుచో ఈసుంకముల చట్టమును అనులు జరపము కాని ఈచట్టమును బెదిరించుటకు ప్రవేశపెట్టినదమని ఐరిషు వారనుకొనరాదు. ఇప్పటికికూడ ఈసుంకముల చట్టమును అమలు జరుపు అవసర ముండదనే ప్రభుత్వమువారు ఆశించుచున్నారు. బ్రిటిషు సామ్రాజ్యమునందు విశ్వాసమును జూపి నిజముగు తన రాజకీయ ధారేయతను ప్రదర్శించుటకు డివెలరాగారికి ఇది అపూర్వమైన అవకాశము.

లాసేను ఒడంబడిక

అతిముఖ్యమగు లాసేను ఒడంబడిక పూర్తి ఆయినది. అంతర్జాతీయసహాకారము మరింతే హెచ్చుగా ఏర్పడువరకు సాక్ష్యమా నున్నటుల నష్టపరిహారముల సంతరింపజేసిరి నుండి రాజకీయప్రకటనము లాసేను ఒడంబడికలో చేర్చబడెను. ఈ సహకారమును అధిక రాజకీయసులకు వినియోగించవలెననుకొనిరి. ద్రవ్య ప్రయోగమునకును, ఆ యుద్ధధాలై పోరి వ్యవహారములను పరిష్కరించుటకు అవకాశములు తొలగించినామనిరి. ఒడంబడికలో అయిదు తీర్మానము లున్నవి.

1. ఇదివరకే తంతిరూపముగా తెలుపబడిన ఋణసంబంధములకు సంబంధించిన 3000000 మార్కులను యూరపు పునర్నిర్మాణమున కుపయోగించెదరు.

2. ఒడంబడిక ధృవపడువరకు ఈలోపుగ చేయవలసిన పనులనుగూర్చి యోచించెదరు.

3. ప్రాచ్యఆగ్నేయ యూరపు పునర్నిర్మాణమునకు ప్రథమమెట్టుగ ఆస్ట్రియాకు సహాయము నొనర్చుటకు ఒడంబడికవిధానమును తయారు చేతురు.

4. యూరపు ఐక్యతకు ప్రారంభ సంఘమును నియమించి ఎటుచేసిన ఐక్యత ఏర్పడునో యోచించెదరు.

5. ప్రాపంచికసభా కార్యక్రమమును యోచించుటకు నిపుణుల సంఘము నేర్పాటు చేతురు. అందు అమెరికాకుకూడ ఆహ్వాన ముండును.

చిన్నప్రభుత్వముల వారు లాసేను ఒడంబడికను మరింత పరిశీలించిన గాని సంతకము చేయజాలమనిరి. వాల్ప్యాల్ ... బాంబస్లేను హెరియటుగార్లు సభలో మాట్లాడిరి. యూరపు అంతయు ఐకమత్యముతో సుహృద్భావముతో ప్రవర్తింపవలెనని హెరియటుగారు గంభీరోపన్యాసము గావించిరి. లాసేను భావము విజయము గాంచుగాక యనిరి.

లాసేను ఒడంబడిక కుదిరినందులకు మగ్డోనాల్డుగారిని అభినందించుచు సార్వభౌముడు సందేశమును మగ్డోనాల్డుగారికి కంపెను. హెరియటు మగ్డోనాల్డుగారు సభాంతమునుండి వెడలివచ్చి అచట ఆకర్షణీయముగనున్న ఇద్దరు పత్రికావిలేఖకుల జూచి వారి బుగ్గలను ముద్దుపెట్టుకొనెను. త్వరలో మిూకు శుభవర్తమానము తెలియుననిరి.

శ్రద్ధానంద వంశజులగు స్త్రీలకు కఠిన శిక్షలు

«ప్రభుత్వమునకు ప్రతికూలముగా వర్తించుటకు ప్రాముఖ్యముగనున్న వంశమునకు చెందినవారు గాన వీరికి తక్కువశిక్షలు వేసి ప్రయోజనములేదు» ఇట్లని అతనపు జిల్లామెజిస్ట్రేటుఇసారుగారు స్వామి శ్రద్ధానందగారి మనుమరాలికిని కొడుకు కోడలికిని, ఆరేసినెలలు కఠినఖైదు, జరిమానా విధించిరి. శ్రద్ధానందగారి మనుమరాలిపేరు కౌసల్యాదేవి. ఈవిడభర్త చమన్‌లాలుగారు. వీరు హిందూస్తాన్ టైమ్సుపత్రిక ప్రధానవిలేఖరులు. రెండవ ఆవిడ సుమిత్రాదేవి «అర్జున» పత్రిక సంపాదకుడు సత్యకామారిగారి భార్య వీరిద్దరును ఖాదీల రోజున ఊరేగింపు జరిపించిరి. కౌసల్యాదేవిగారికి మూడునెలల బిడ్డయు సుమిత్రాదేవికి యేడాది బిడ్డయు వెంటగలరు.

శ్రీమతి దులారీదేవిగారికి అదేనేరమునకు మూడునెలల ఖైదు విధింపబడెను

క్షయ వ్యాధి

(రావి. నారాయణరెడ్డిగారు)

భారత దేశమందు రాత్రిం బగలు ప్రతి నిమిషము (Minute)న కొకరు క్షయవ్యాధిచే మృతినొందుచున్నారు దీనివలన భారతదేశమందు అధికసంఖ్యాకులీ వ్యాధిగ్రస్తులై యున్నారని తేటతెల్లము గాగలదు.

ప్రపంచమునందు మృత్యువువాతబడు జనసంఖ్య యందలి అరవభాగమునకు క్షయవ్యాధియే కారణము. ఈ ఘోరవ్యాధిచే ప్రతిక్షణమున (Second) కొక్కరు మృతిజెందుచున్నారు. ఈ వ్యాధి స్ఫోటకము, కలరా మొదలగు వ్యాధులకంటెను ఘోరమైనదని గ్రహింపదగును.

జనసామాన్యము క్షయరోగముచే నెంతక్షయపడవలయునో అంతక్షయపడుటలేదు. దీనికికారణమేమనగా, ఇతర రోగములవలె నంతతొందరగా బాధ సంభవించదు. ఈ రోగమునే సంభవించను. మరియు ఈ రోగము కలరా, ప్లేగువలె తొందరగా చంపదు క్షయరోగపీడితులైనవారు ఎన్నియో మాసములైనను లేక సంవత్సరములైనను ఎక్కువైనను బాధపడి మృతినొందుదురు. చాలవరకు ౧౫ నుండి ౪౦ సంవత్సరముల లోపుగాగల వయస్సువారలకే ఈ రోగము సంభవించును. ఈ కారణముచేతను, మరియు అధికకాలము బాధించు రోగము గావునను చికిత్సయందు వ్యయము అధికము గానగును.

కొంతకాలముక్రింద క్షయరోగము కుదురునది గాదనియు క్షయరోగపీడితులైనవారు ఆరోగ్యమునకు ప్రయత్నమును చేయుకొనవలెనని ఇదివరకభిప్రాయము. క్షయరోగము, సంభవించిన కొలదికాలమునకు తగిన చికిత్స ప్రారంభింపబడినచో తప్పక కుదురునని మొన్న మొన్ననే నిరూపింపబడినది.

క్షయరోగము కుదురుటయేగాక దానినే సులభముగా తప్పించుకొనవచ్చును. గావున రోగము సంభవించిన తెరుగు, చిహ్నములు, చికిత్స, మరియు రోగము సంభవింపకుండ తప్పించుకొనవలసిన మార్గము లిదివరకు తెలుసుకొనుట ముఖ్యము.

చిహ్నములు

ఈ రోగము సంభవించిన కొలదికాలమునకే గుర్తింపబడుటపై రోగియొక్క ఆరోగ్య మాధారపడియుండును. ఈ కారణముచేత క్షయరోగ చిహ్నములందరును తెలిసికొనవలయును.

కండలేని బలహీనములైన రొమ్ములు, భుజములుగల వారెక్కువగా కొలది కొలదిగా తగ్గుట క్షయరోగముయొక్క ప్రథమచిహ్నము. చర్మము తెల్లగనగను జెంపలయందును కొన్ని సమయములయందు ప్రకాశించు ఎర్రని చెంపలుండుటగూడా ప్రథమచిహ్నముగా గ్రహింపవలెను. ఈ రోగము శరీరమునందున్నప్పుడెందరో దీనిని గుర్తింపజాలరు. వారు తొందరగా అలసిపోవుదురు. కొలదివారములవరకు పగలు కొలదిగా జ్వరమొచ్చును ఉదయమందైనను లేక సాయంత్రమందైనను కొలదిగా దగ్గుచే బాధపడుదురు. ఇంకను కొంతకాలమునకు రాత్రియందు చమటబోయును. మరియు రక్తముచే గలసియుండుటచే తెమడ పసుపురంగుగనుండును. రొమ్ములయందు నొప్పియుండవచ్చును, లేకపోవచ్చును. అహారహితవు లేకపోవుటగూడా నొక ముఖ్యమైనచిహ్నము. రోగపీడితులైన మానవుని స్వభావమునందుగూడా భేదము గాన్పట్టును. శాంతస్వభావులును, ధైర్యవంతులనువారును, ముక్కోపియు, అధైర్యవంతులగుదురు.

తెమడయందెన్నియో సమయములయందు క్షయ సూక్ష్మకీటకములు గానవగును. సూక్ష్మదర్శిని Microscope చేత తెమడను పరీక్షించిన దానియందు కీటకములున్నవనిజయాకొనకున్న వేయిమడంగుల పెద్దవిగా కనపడును క్షయరోగమని యనుమానమున్న దవాఖానకుండైనను లేక యొకడాక్టరు కైనను తెమడను తప్పక పరీక్ష జేయించవలయును. కాని శరీరమునందు క్షయరోగమున్నను, ఎన్నియో సమయములయందు తెమడయందు క్షయకీటకము లగపడకపోవచ్చునను విషయముగూడా జ్ఞాపకముంచుకోవలయును, తెమడయందు సూక్ష్మకీటకములు లేకున్నను యితరచిహ్నములున్న తప్పక క్షయరోగ చికిత్స గావింపవలయును.

పైన నుదహరింపబడినవి రొమ్ములసంభవించు క్షయరోగ చిహ్నములు. క్షయరోగము రొమ్ములకేగాకశరీరముయొక్క యితర భాగములకుగూడా సంభవించును.

శరీరమందు క్షయ సూక్ష్మకీటకము త్రివిధముగ ప్రవేశించును

౧. మనము గాలి పీల్చినప్పుడు గాలిచే రొమ్ములలోకి పీల్చబడును.

౨. ఆహారముచే మన శరీరమునందు ప్రవేశించును. ఎన్నియో ఆవులును ఇతరజంతువులును క్షయరోగమునకు గురియై యుండును. వాని మాంసము దినుటచేతను పాలుత్రాగుటచేతను క్షయరోగము సంభవించును. క్షయరోగి బజారునందుండు ఆహారముల ముట్టుటచే నోరు, ముక్కు, చేతులనుండి, కీటకము లన్నప్రవేశించి ఆరోగ్యులలా యాహారములను దినుటచే రోగపీడితులగుదురు.

౩. చర్మమునకు హానిసంభవించిన దానినుండిగూడా శరీరమునకు కీటకములు ప్రవేశించును.

క్షయరోగము ప్రబలకుండుటకై ఏమిమార్గము నవలంభింపవలయును?

క్షయరోగి దగ్గుటవలనను ఉమ్మివేయుటవలనను రోగము ప్రబలగలదని ఎరుంగవలయును. దగ్గునప్పుడును, చీదునప్పుడును ఎన్నియో చిన్న బిందువులు ముక్కునుండియును నోటినుండియును బయటబడును. ఈ బిందువులయం దెన్నియో క్షయకీటకములుండును. అవి గాలిలో నెగిరి ఆరోగ్యులు శ్వాసదీసుకొనునప్పుడు వారియందు ప్రవేశించి రోగమునకు కారణమగును క్షయరోగి తెమడయందు అసంఖ్యాకగములైన సూక్ష్మకీటకములుండును. తెమడయొండి సూక్ష్మకీటకములన్నియును గాలియందెగిరి ఆరోగ్యుల రొమ్ములయందు ప్రవేశించును. కావున ఎందు యవకాశమున్నస్థలములందు తెమడ వేయబడరాదు. క్షయరోగము ప్రబలుటకు ముఖ్యకారణమిదేయని తెలుసుకోవలయును

క్షయరోగులు నూరు ముక్కు మూయుటకొరకుపయోగించు కాగితమును లేక బట్టముక్కను సెట్టనిది దగ్గుటయైనను చీదుటయైనను కూడదు. కాగితముపయోగించిన తెరువరి కాల్చివేయబడవలయును. బట్ట యుపయోగింపబడిన దానిని వేరే మరుసటియోగమునకు లేక దానికొరకే ప్రత్యేకించి సీదస కాల్చినదైన చేయవలయును. లేక, పాత్రయందు మసలబెట్టవలయును.

స్వగృహమునందు రోగి మూతయున్న తెమడపాత్ర (Spit toon) యుపయోగించవలయును. తెమడపాత్రయొక్క బాహ్యప్రదేశము శుభ్రముగా నుంచబడవలయును. మరియు ఎల్లప్పుడును మూతవేసి యుంచబడవలయును. లేకున్న ఈగలు తెమడపైకూర్చుండి సూక్ష్మకీటకములను వెంటదీసుకవెళ్లుటచే రోగమితరులకు సంభవించును.

రోగి గృహమువిడిచి వెళ్లినప్పుడొక చిన్న తెమడపాత్ర తకీచయందు దీసుకవెళ్లవలయును. ఇవి యెన్నియో విధములనుండును. కంచరచే నొకటి తయ్యారు చేయించవచ్చును. లేక కాగితము చేసుక తెమడ పాత్రసిద్ధముచేసి డాకెట్ జేబునందు వెంబడిదీసుకపోవచ్చును, పిదప తెమడవేయుకముగా కాగితమును కాల్చివేయవలయును. ఈ తకీచ తెమడపాత్రలు ప్రతిదినము పదినిమిషములవరకు మసలు నీళ్లయందుంచబడవలయును.

క్షయరోగి ఇతరుల వస్తువులను, ముట్టగూడదు.

క్షయరోగి తన తెమడను ఎప్పుడును మ్రింగగూడదు. మ్రింగిన క్షయసూక్ష్మకీటకములు పేగులయందు ప్రవేశించి అభివృద్ధిజెంది రోగికి శీఘ్రమరణమునకు కారణమగును.

క్షయరోగము నేవిధముగ దప్పించుకోవలయును.

ముఖ్యముగా క్షయరోగము రోగుల తెమడచే ప్రబలును. వీధులు, అంగడులు, నాటకశాలలు, ప్రదర్శనములు ట్రాముబండ్లు మరియు రైలుస్టేషనులయందు వీరును ఉమ్మినయందు కొంత భాగము రోగుల తెమడవేమిశ్రితమై యుండును గావున ఆట్టి సమ్మిశ్రయమందుగూడ క్షయసూక్ష్మకీటకము లుండును క్షయ సూక్ష్మకీటకములు శరీరమునం దొకానొకప్పుడైనను ప్రవేశించకుండ నెవ్వరును తప్పించుకోజాలరు, కాని శరీరము ఆరోగ్యముగను, బలిష్ఠముగను యుక్కుజలుబుచేయక యున్న సమయములయందు కొన్ని క్షయసూక్ష్మకీటకములు శరీరమునందు ప్రవేశించినను, నెత్తురు దానిని నాశనముగా చంపగలదు, బీదత్వము, అహారరాహిత్యము, కార్యాధిక్యత లేక మరేదైన అనారోగ్యతవలన శరీరమునందు కీటకముల నిర్మూలించుశక్తి లేకుండబోవును. మద్యపానము జేయువారితరులకంటెను తొందరగా క్షయరోగమున కొలహించుచున్నాదరు మరియు ఆట్టిరోగి యారోగ్యము జెందు అవకాశములు తక్కువ.

పొగాకు ఉపయోగము వలన రొమ్ములు మరియు కంఠము చెడి క్షయరోగ మాక్రమించుటకు సులభముగా మార్గ మేర్పడును.

గృహములు మిగుల దగ్గర దగ్గరగానున్న పట్టణములందును, బస్తీ అయందు నివసించువారు క్షయరోగముచే సులభముగా నాక్రమింప బడుదురు.

మనము నివసించు గృహములకును, మన యారోగ్యమునకు నెంతయో సంబంధముగలదు, జానడింట్లో మూరెడు కర్రయను సామెత విధముగ చిన్న గృహమునం దెక్కువ మంది నివసించిన యెడల అనారోగ్య మెక్కువగానుండును సాధారణ విశాలముగల యొక గదియందు ఇద్దరు లేక ముగ్గురకంటె నెక్కువమంది నిద్రించగూడదు. మరియు పీనగూడా గదికి రెండు లేక మూడు పెద్దకిటికీలు లేనిది గదియందు నిద్రించ గూడదు ప్రతిగదికి రెండు కిటికీలైన నుండవలయును. కిటికీలు రాత్రియందెప్పుడును తెరచియుంచవలయును లేకున్న గదియందలి గాలి చెడిపోయి అనారోగ్యమునకు కారణమగును.

ఉడుకు కాలములయందు గది యూడ్చిన మొదట నీరు జల్లి యూడ్చవలయును,

క్షయరోగముచే తప్పించుకోవలయుననిన, గృహము గృహాంతర్భాగములన్నియు పరిశుభ్రముగా నుంచుకోవలయును. ఈ కారణమున ఈగ లుండజాలవు ఈగలు కూడా క్షయరోగమును స్థలాంతరమునకు దీసుకవెళ్ళును,

క్షయరోగి ఉపయోగించిన తట్టె, గిన్నె, చంచు, చెంబు తువాలు మొదలగు సామగ్రి ఇతరులెట్టిది ఉపయోగించగూడదు. మాంసము మరియు పాలచేగూడ క్షయరోగము ప్రబలును గావున మాంసము బాగుగా పక్వముగా నుడికించనిదే మాంసము పాలు బాగుగా కాచనిది త్రాగగూడదు

సిగరెటు కార్ఖానా, వడ్లగిర్నీయందు పనిచేయువారును మానికొత్తి మొదలగు పరిశ్రమలయందు పనిచేయువారు జనసంతతియు దుమ్మును పీల్చుచుందురు గావున క్షయరోగమునకు తొందరగా గురియయ్యెదరు. వసిని పనిచేయు కార్మికులకుగూడా క్షయరోగము తొందరగానాక్రమించును పాఠశాలలందు ఎల్లప్పుడును పుస్తకముపైన వంగి చదువుచు, వ్యాయామములయందు పాల్గొనక ఎల్లప్పుడును యింటియందే యుండు విద్యార్థులు క్షయరోగమున కొలహించుచున్నారయ్యెదరు.

క్షయరోగము నెట్లు కుదుర్చవలయును?

క్షయరోగమప్పుడును, నిరాశజెందకూడదు క్షయరోగముకు కుదర్చవచ్చును రోగ మెవ్వరికైన సంభవించిన ఎంతతొందరగా గుర్తింపబడి చికిత్స యారంభింపబడిన సంపూర్ణారోగ్యమునకంత అవకాశము హెచ్చుగానుండును క్షయరోగ చిహ్నములేవైనగోచరించినను యీ రోగముయొక్క చికిత్స తత్క్షణమే యారంభింప బడవలయును.

శరీరబలము వృద్ధి గావించుకొనుట, క్షయరోగము నకుగల ఏకచికిత్సయగారము ప్రథమముగానున్న పక్షమున, క్షయకీటకములు శాంతముగా నిర్మూలింపబడును. క్షయరోగి ఒకటి, రెండు వారములయందు ఆరోగ్యము జెందదన్న తెలుసుకోవలయును. శరీరమునందు బలమధికము గావించుకొనుటకు, నిర్మలమైనగాలి బలమొసంగు పంచిఆహారము గృహాంతర్భాగమునందలి జీవితము మనస్సునం దేవిధమైన బెంగలేకుండ నుండుట ముఖ్యమైనవి.

క్షయరోగులకొరకై ప్రత్యేకమైన శానటోరియములు కొన్నిస్థలముల నిర్మింపబడియున్నవి. సాధ్యమైన అట్టి యొకదానికి వెళ్లవలయును. ఎన్నియో పెద్ద పట్టణములయందు క్షయరోగులకొరకై ప్రత్యేక దవాఖానాలుగలవు వాటియందు మందును సలహా బీదల కుచితముగా నొసంగబడును.

క్షయరోగి తనగృహమువిడిచి వెళ్లలేకున్న నిరాశజెందనవసరము లేదు. క్రింద నుదహరింపబడిన విధముగ చికిత్స గావించిన గృహమునందే యారోగ్యము గలుగును.

రోగికి ప్రత్యేకముగా నొకగదియుండవలయును. గదికి పెద్ద కిటికీలుండి రాత్రింబగళ్లవి తెరచి యుంచబడవలయును. దినమందు రోగిని గృహాంతర్భాగమున యొకతోటయందు చెట్టుక్రింద పరుండజేసిన మేలు. రోగిగది పరిశుభ్రముగా నుంచవలయును. పండిన యొకసారైనను పెద్దలతోనైనను లేక చిన్నముసిమలతోనైనను కడుగవలయును.

రోగి పరుపు మెత్తలు ఎండయున్న దినములయందు ఎండలో కొన్నిగంటలవరకు వేయబడవలయును.

సాధ్యమైనంతవరకు బలమధికముగావించు యాహారములను రోగికీయవలయును, కోడిగ్రుడ్లు పాలు మిగుల బాగుగా నుడికినబియ్యము బాగుగానుడికిన మాంసము కూరగాయలు పండ్లు మొదలగునవి రోగికి మంచిఆహారము.

తరుచుగా స్నానముజేయించి శరీరమును పరిశుభ్రముగా నుంచవలయును. శరీరముపైన బట్టలుగూడా పరిశుభ్రముగా నుంచవలయును.

దంతములను ఉదయము సాయంత్రము రెండుపర్యాయములు శుభ్రము గావింపవలయును.

క్షయరోగి జ్వరమున్న సమయములయందు పరుండియే యుండవలయును జ్వరము లేనప్పుడు గూడా ఎక్కువగా తిరుగగూడదు.

క్షయరోగి ఇతరులకు రోగము సంభవించకుండునట్లుగా చూడవలయును క్షయరోగి ఉపయోగించుకంచము మొదలగు సామగ్రియంతయును ప్రత్యేకించవలయును. అవి ఇతరులుపయోగించు సామగ్రిని శుభ్రము గావించునప్పుడు శుభ్రము గావింపగూడదు.

(సశేషము)

పల్లెటూరి ప్రజల నివేదనము

గోకినేపల్లి

(ఒకవిలేఖరి)

జుర్మానా వసూలు చేయుట

గోకినేపల్లి షహరేవరు ౪:—

నైజాం ఇలాకా వరంగల్ జిల్లా ఖమ్మం తాలూకా గోకినేపల్లి గ్రామ నివాసులగు మచ్చా రామయ్య వ చావా పెంటయ్యగార్లకు భూ విషయమై జరుగబడిన వ్యాజ్యమున మచ్చా వెంకట్రామయ్య మొ॥ మాలిమ గోకినేపల్లి చావా పెంటయ్యగారికి తోడ్పడి రా॥ రామయ్యగారిని రేమిటో ఉల్లంఘించు చేయుదునని యెంచి సదరువ్యాజ్యపు భూమి సర్కారీ రకం తాను స్వయముగా ప్రతిసంవత్సరము మచ్చా రామయ్యగారి వల్ల వసూలుచేయుచు ఇట్టి వ్యాజ్యమున సర్కారు కాగితముల పట్టుదల పూర్తిగా యుండవలయునని (సర్వజగన్నిర్మాణ సంధాయినో) లీలన యీ వ్యాజ్యపు సానిప్రతికలో స్వంతం కొస్తు అనుదాస్తకింద చావా పెంటయ్య అన్న కల్పించి వ్రాసెను అప్పుడు అసత్యమవుటచే నిమిషమైనను గోప్యపడక పోయెను తత్క్షణమే మచ్చా రామయ్యగారు దీని విచారణకై తా॥ ఖమ్మం మవ్వంకర్ దహాతిలో చార్జిపెట్టెను. అంతట న్యాయమైన విషయమువుటచేత రా॥ రావులపాటి సీతారామరావు దేశపాండ్యా మొ॥ పట్వారీ మ॥ గోకినేపల్లిగారున్ను వ మచ్చా మల్లయ్యగారున్ను సాక్ష్యముక్రమముగా చెప్పిరి. దీనికి ప్రతికూలము కేవలమబద్ధమనకొనక ను అన్యాయమను కొనకను పత్రప్రథమమునుండి మచ్చా రామయ్యగారు కొస్తుకొరని బాగుగా గుర్తెరిగి ఎన్నడును లేని చావా పెంటయ్య కొస్తుకొరు ౭-౮ సంవత్సరముల నుంచి కొస్తువున్నారని మవ్వం కోరటులో గోకినేపల్లి గ్రామ నివాసులగు కర్నాట శరభయ్యగారున్ను వ వడ్లరామన్నయున్ను అబద్ధపు సాక్ష్యము చెప్పిరి. అంతట సత్యమే జయమనురీతిన జవాబు మవ్వం తాలూకాదారు సా॥ తా॥ ఖమ్మం మచ్చా వెంకట్రామయ్య మొ॥ మాలి మ॥ గోకినేపల్లి సానిపత్రికలో తప్పువ్రాత వ్రాసిన కారణమున రు (౫౦) యేబది రూపాయిలు జుర్మానా విధించి వెంటనే వసూలుచేసిరి.

సవరణ

తే ౨౨-౨-౩౯ శనివారమునాడు గోలకొండ పత్రికయందు ప్రచురించిన "భువనగిరి" వార్తయందలి "తురకల పెద్ద జరిపిన సభలు హిందూ స్త్రీని తమ మతములోనికి గలుప ప్రయత్నించుట నుద్దేశించినది కావున మా విలేఖరి తెలుపుచున్నాడు.

బొల్లేపల్లి

(ఒక విలేఖరి)

శ్రీ గోపాలరెడ్డి గ్రంథాలయము భజన

బొల్లేపల్లి షహరేవరు ౩,—

ఈ గ్రంథాలయము ౧౯౩౫ సంవత్సరములో స్థాపించినాము. స్థాపించిన నాటినుండి శ్రీ వేణుగోపాల భజన సమాజమువారు గ్రంథాలయ భవనమునందే భజనచేయుట మొదలిడిరి. శ్రీయుత రావి పాపిరెడ్డిగారు ప్రతి శనివారం భజన కొరకు ఒక పెంకాయ అరపావు కర్పూరము ఊదుబత్తి అరశేరుచ్చారము ప్రతినిత్యము గ్రంథాలయ భవనమునందు దీపమునకు అరపావు న్యూనమూనె పాపిరెడ్డిగారే యిప్పించుచుండిరి. మా గ్రామములో కెల్ల వీరొక్కరే శ్రేష్ఠులు, న్యాయాన్యాయము కనుగొనువారు. కాని గ్రామవాసుల దురదృష్టము వల్ల వీరు సుమారు ఒక సంవత్సరమునుండి రోగపీడితులయ్యి బాధ నొందుచున్నారు.

సదాశివ పేట

శివకోటి మహోత్సవ ప్రస్తావన

మహాశయులారా బ్రహ్మశ్రీ ఆత్మానందయోగి బ్రహ్మచారి సాధువుగారు అంగీరస నామ సంవత్సరా జ్యేష్ఠ బ॥ ౧౦ ఇందువారము రాత్రి (౮) ఘంటలకు శ్రీసద్గురు మాణిక్య ప్రభుదేవాలయముల నివసించి వారికెంతయో బలుసు సానితె ఆనంద రావు హరిదాసుగారివల్ల హరికథా కాలక్షేపము భక్తాగ్రగణ్యులకు కరుణానంద భరితముగ జరిపి పిమ్మట మంగళహారతి మొదలగు ప్రసాదములు గైకొనిరి. ఈ సచ్చిదానంద భక్తమండలి మొదలగువారు ప్రథమమున శివకోటి మహోత్సవము పూనుకొని గోలకొండ పత్రికలో బూనవలె విన్నవించిన మహోత్సవము సాధువుగారితో స్పష్టముగా తలంచిన గడిచి అయిన సంవత్సరములు, సమాప్తము కానప్పుడు. ఆని పత్రికలు శివనామములు నుదహరించిన పరిపెల, వారి ముందర సమర్పణ చేసిరి. మీవల్ల శివకోటి మహోత్సవము పూర్తి కావలెనని సచ్చిదానంద భక్తమండలి మల్లప్ప మొదలగువారు వేడుచుండగా జ్యేష్ఠ బ॥ ౧౫ భానువారము రాత్రి హరికథా సమాప్తము అయిన పిమ్మట ఆత్మానందయోగి బ్రహ్మచారి ఇట్లు వాగ్దాన మొసగిరి కదా, "నేనే ఇక్కడ శివకోటి మహోత్సవము ఈ మాఘ మాసంలో జయప్రదముగా జరిపెదనని చెప్పి ప్రసాదములు నొసంగిరి.

ఇట్లు

శ్రీ సచ్చిదానంద భక్తమండలి

సదాశివపేట

"హైదరాబాదు వస్తువులనే కొనుడు"

పై పేరున నొక సంఘము శికింద్రాబాదులో స్థాపింపబడినది. దాని పక్షమున శ్వనారము సాయంకాలము జెంబ్లి ముహాలులో రామచంద్ర నాయకుగారి యధ్యక్షతతో సభ జరిగెను.

అధ్యక్షులిట్లు మాట్లాడిరి.—

శ్రీ ప్రభువుగారు ముషీరాబాదులో కృషి కార్యాలయమును ప్రారంభించు సందర్భమున నిచ్చిన యుపన్యాసము చాల ముఖ్యమైనది. అది మన రాష్ట్రపు పరిశ్రమల యభివృద్ధికి చాల తోడ్పడుననుటలో సందేహము లేదు. శ్రీ ప్రభువుగారి యుపన్యాసము రాజకీయముకాదు. ఈ సంఘము రాజకీయము కాదు. మరియు నీ సంఘమునకు బాయికాట్ తో గాని స్వదేశీ యుద్యమముతో గాని సంబంధములేదు. రాష్ట్రమందు సిద్ధమైన వస్తువుల అభివృద్ధిని కలిగించుటలో శ్రీ ప్రభువుగారు శ్రీజార్జి సార్వభౌములు చేయుపనినే చేయుచున్నారు. ఆ మెరికానుండి వచ్చు దైపు మిషనులకు బదులుగా ఇంగ్లాండులో సిద్ధమైన టైపు మిషనులనే వాడవలెనని జార్జి చక్రవర్తిగారాజాపించి యుండిరి. అదేవిధముగా మన రాజుగారు విదేశీ సబ్బులకు బదులుగా గోలకొండ సబ్బునే వాడవలెనని ఆజ్ఞాపించినారు. శ్రీ వారిని మన మాదర్శముగా గొనవలెను. శ్రీవారి ట్లానుచ్చుటచేత మన రాష్ట్రమునందలి దారిద్ర్య సమస్య పరిష్కరించుటలో చాల సాయపడిరి. కడుపుగాలినవారికాళ్ళయందును వృద్ధి గాంచలేరు. ఈ యుద్యమము యొక్క జయమువలన ఇంగ్లాండు యిండియా దేశములకును లాభము కలుగును. మనము ఇంగ్లాండునుండే మిషనులను విశేషముగా గొనవలసి యున్నది. ఇతర దేశములనుండి తెప్పించుటకు మారుగా ఇంగ్లాండునుండియే మనము తెప్పించ గలుగుదుము.

శ్రీ ప్రభువుగారి యుపన్యాసము వలన వారు మనల నెంత ప్రేమించుచున్నారో తెలియ వచ్చుచున్నది. శ్రీవారు ఘాల మితజీవులు ప్రభుత్వమువారు శ్రీవారి యుపన్యాసమును ముద్రించి దేశమంతటను పంచిపెట్టించిన బాగుండెడిది.

పిదప యుపన్యాసాంతరము బాజీ కిషన్ రావుగారు కొన్ని తీర్మానములను ప్రవేశపెట్టిరి. అందొకటి యిది.

"సికింద్రాబాదు వాస్తవ్యులు శ్రీ నిజాం ప్రభువుగారి యుత్తమమైన యుపన్యాసములో దేశీవస్తువులనే ప్రోత్సహించవలెనని శాసించిన వాక్యములకై చాల కృతజ్ఞులై యున్నారు. శ్రీవారికి తమ కృతజ్ఞతను వెల్లడించుచున్నారు"

ఈ తీర్మానమును ప్రవేశపెట్టుచు బాజీ కిషన్ రావుగారిట్లు చెప్పిరి.

శ్రీ ప్రభువుగారి యుపన్యాసము మాత్ర ప్రాయముగా నున్నది. అందు గొప్ప యర్థము కలదు. శ్రీవారు దేశపరిస్థితుల బాగుగా గ్రహించినవారు. మరియు దేశమందత్యంత ప్రీతి గలవారు. వారి ప్రతివాక్యమును బాగుగా జప్తియందుంచుకొనదగినది. శ్రీవారు చాల యాలోచించియే "మన దేశవస్తువులను వీలున్నంతవరకు నుపయోగించుడు" అని సెలవిచ్చినారు. పాశ్చాత్య దేశములకును మనకును చాల భేదము కలదు. వారు చాల అభివృద్ధి పొందినారు. వారు రైళ్ళమీద తిరుగుచుండ మనమింకను ఎడ్ల బండిమీదనే చిన్నగా పోయున్నట్లున్నది. శ్రీవారి యుపన్యాసమును ధర్మమునుగా భావించి ప్రతి రాష్ట్రీయుడును రాష్ట్ర వస్తువులనే వాడుటకు యత్నింపవలెను.

తర్వాత బాప్టిస్ట్ శాస్త్రిగారును, డాక్టరు రాజన్ గారును, కేదారుగారును యుపన్యాసము లిచ్చిరి. శ్రీ నిజాం ప్రభువుగారికి మొకటి తీర్మానమును పంపుటకును, ప్రభుత్వమువారు నింకను పరిశ్రమాలయముల స్థాపింపవలెనని ప్రార్థించుటకును తీర్మానములు గావింపబడెను.

మానవుని విలువ యెంత?

కోటీశ్వరుని మీకేపాటి ధనమున్నదని ప్రశ్నించినయెడల తల సంకోచించి తనకు పెక్కు బ్యాంకులలో నివాసించినది గాని చెప్పలేనటుల మెల్లగా ఒకలక్ష యుండవచ్చునని చెప్పురంచును. ప్రపంచములో నుబేరుడనదగిన రాకు ఫెల్లరును ప్రశ్నించినను ఈ జవాబే వచ్చును, కటిక బీదవానిని ప్రశ్నించినను ఇదే వచ్చును తల పంకించి గుడ్డిగవ్వ యైనను లేదని చెప్పును. ఈ రెండు జవాబులూ శాస్త్రీయము జవాబులే. ప్రతి మానవుడును రాజా మొదలు పకీరు వరకును నాలుగు షిల్లింగులు, అనగా సుమారు రు. ౨-౮-౦ విలువకన్న ఎక్కువ యుండడు. కొంచెము గడ్డి తక్కువ వాడుచుండి విలువ కొంచెము ఎక్కువ విలువ యుండవచ్చునేమో గాని విలువలో విశేష వ్యత్యాసముండదు.


మన శరీరము కరిగించిన యెడల ౧౦ కిరసనాయిలు డబ్బాల నీరగును. దీనికి వెలలేదుగదా! మన ఒంటిలో యున్న కొవ్వును ఉపయోగించి సుమారు ౧౦ అణాల కిమ్మతు గల ౭ సబ్బు బిళ్ళలను తయారు చేయవచ్చును. సుమారు ౧౦ అణాల కిమ్మతుగల బొగ్గు మిగులును. ౧౫౦౦ లు చేసే ఫాస్ఫరస్ అగ్గి పెట్టె పుల్లలు వేయుటకు ఉపయోగించు పదార్థము లభించును. ఏడు అణాల సున్నముండును. నీ పైసల విలువగల మెగ్నీషియమున్నూ ౧౧౦ ఘనపుగల గంధకమును కూడ గలదు. మహా ఉత్కృష్టమని మనము గర్వించెడి మన మెదడు ప్రకృతి శాస్త్రజ్ఞుల దృష్టిలో కొనుటకు విలువ లేదు. వారి వాదము సరే. అమెరికా స్వర్గో మెదడు మెదడైనను సరే. పైసలలో విలువ ఒక్కటే.

౭౦ సంవత్సరములు జీవించిన మనుష్యుడు జీవితములో ఈ రకమైన పదార్థములను భుజించి యుండును. సేవించిన కాఫీ, టీ, పాలు, మొదలగు ద్రవపదార్థము లన్నియు కలిసి ౧౩౦౦౦ కిరసనాయిలు డబ్బాల ద్రవపదార్థము త్రాగియుండును. ఈ అరువది సంవత్సరములలోనూ నున్న కొవ్వుతో ౨౭౩౦ బట్ట లుతుకుటకై సబ్బుబిళ్ళలు తయారు చేయవచ్చును. ౭౦ సంవత్సరములలోను తిన్న ఫాస్ఫరస్ పదార్థముతో ౨౫,౦౦౦ అగ్గి పుల్లలు తయారు చేయవచ్చును. మిగిలిన బొగ్గుతో ౧౯౬౦౦ వ్రాయు సీసపు పెనసిళ్ళను చేయవచ్చును. ఒక టన్ను సున్నము తిని యుండును. ౪౦ పౌండ్లు గంధకమును, ౯౦ పౌండ్లు ఇనుమును తిని యుండును. ఈ తిన్న పదార్థములలో నూటికి ఒకటవ వంతు శరీరములో నిలుపుకున్నను బొమిక పొడి సాను ముక్కలలో వ్యాపారము చేయువారికి లాభ మిదిగా నుండెడిదే.

కాని మన విలువ మనము వృద్ధిచేసి కోవలెనన్న ఆహార పరిశోధకుల సలహాలను బట్టి ఖలమునిచ్చు బాదము, ఆక్రోటు, పిస్తా మొదలైన బలుపు ఆహారమును సేవించవలెను. పండ్లలో సత్తాలేదు. ఖర్బూజకాయలు కూడ మంచివట. ప్రకృతి శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారము మన శరీరము యొక్క విలువ ఒకప్రాట ఎడియాం జలీసులోనో, హ్యారిసన్ లోనో సామానుకింద మనము ఖర్చు పెట్టేటంతైనను ఉండదు. మన స్త్రీలు సౌందర్యము హెచ్చు చేసుకొనుటకు పౌడర్లు, సబ్బులు వగైరాల మీద ఒక వారము వెచ్చించెడు డబ్బులో యీ శరీరము చివరకు నాల్గవ వంతైనను చేయదు. మనము మోటారెక్కి పది మైళ్ల ప్రయాణము చేసినందుకు చెల్లించే సొమ్మంత విలువయినను చివరకు ఈ కట్టెకు మిగులదు — బాల్డిన్ వంటి పెద్ద ఇనుప చర్మ కుని శరీరములోనున్న ఇనుముతో ఒక చిన్న మేకును మాత్రమే చేయగలము.

నిజాం స్టేట్ రైల్వే బస్ సర్వీసు

హైదరాబాదు చిన్నరైలునుండి ౬-౪ గంటలకు రైల్వే బస్సు నల్లగొండకు పోవుచుండెను. మరల నల్లగొండనుండి ౧౨-౪ గంటలనుండి బయలుదేరుచుండెను. ఈ బస్సు సర్వీసు ౧౫ జూలై ౧౯౩౮ నుండి ఆపుదల చేయబడినది.




రాజాగారి హితవు

ఒక స్థానిక ఉర్దూపత్రికకు ఆదిహిందువులనిన అపారమగు ప్రేమ. పాపమా పత్రిక ప్రతిసందర్భములో గూడ వారివిషయమై యేదో తనకు తోచిన హితవు చెప్పుచునుండును. నిన్నటిపత్రికలో బ్రిటిషు యిండియాలో ముసల్మానులకన్న ఆదిహిందువులకే ప్రత్యేక ప్రాతినిధ్యము హెచ్చు అవసరమనెను. పిలన "హిందువులు ౫౦ ఏండ్లు కాదుకదా అనేక శతాబ్దములనుండి ఆదిహిందువులను క్రౌర్యముతో నీచముగా చూచినారు" మరియు నేటిపత్రికలో దక్కన్ న్యూసు వార్త నొకటి ప్రకటించినది. అందు ప్రాచీన భారత్ అను పేరుతో ఢిల్లీలో నొక వ్యక్తి ప్రకటించువానిలోని వ్యాసము ప్రకటించినారు. అందు హైదరాబాదు ఆదిహిందువుల ప్రత్యేకముగా తమ హక్కులను స్థిరపెట్టుకొనుటకు ప్రభుత్వమువారిని ప్రార్థింప వలసినదని యున్నది. మరియు ప్రభుత్వమువారును హైదరాబాదు ఆదిహిందువుల కోర్కెలను గుర్తించుటకు కొందరి నాయకులకు జాబులు పంపినారని యొకవార్త ప్రకటింపబడినది. ఇది నిజమో కాదో తెలియదు.

ఏదియెట్లున్నను మా సనాతన సోదరులు చూపు "క్రౌర్యము" మా సోదర పత్రికల వ్రాతల కాధారమగుచున్నదనుటలో సందేహము లేదు. ఈ వ్రాతలయొక్కయు తత్సంబంధమగు ప్రచారముయొక్కయు ఫలితమేమన ఆదిహిందువులు, హిందువులనుండి వేరు చేయబడుదురు. ఈ యుద్యమము మన రాష్ట్రములో దినదినము వృద్ధిపడుచున్నది. కాని బ్రిటిషుయిండియాలో కొందరు ప్రత్యేక నియోజకవర్గమని కోరగను యం. సీ. రాజాగారి అధ్యక్షతలో మొన్న బొంబాయిలో జరిగిన సభలో సంయుక్త నియోజక పద్ధతినే బ్రిటిషు ఇండియా ఆదిహిందూ ప్రతినిధు లందరు ఏకగ్రీవముగా తీర్మానించిరి. అందు యం. సీ. రాజాగారి యమూల్య వాక్యములను ప్రత్యాది హిందువును, ఇతర హిందువులును జ్ఞాపక ముంచుకొనవలెను.

"ముంచినను తేల్చినను ఆదిహిందువులు హిందువుల వెంటనే యుండుడు" అని రాజాగారు సెలవిచ్చిరి. ఇట్లు వారు సెలవిచ్చిన తర్వాతను సనాతనులు తమ ప్రాచీన హిందూమతమును ఉద్ధరింతురో, నిర్మూలింతురో యేమో తెలియదు. కాలానుగుణ్యముగా మనము మారకపోయిన ముప్పు వాటిల్లును. ముఖ్యముగా హైద్రాబాదులో హిందూసంఘమును విభజించు ప్రయత్నములను నాయకులందఱును—సనాతనులుగాని, అధునాతనులుగాని—ఐక్యమై నిరసించి సభలుచేసి తమ యభిప్రాయములను వెల్లడించి సంఘ ప్రతికూలముగా ప్రచారము చేయువారి చర్యల ఖండింతురని కోరుచున్నాము. ప్రభుత్వమువారును తమ ప్రియమైన హిందూప్రజలను విభజించుమనిచెప్పు వారికి బుద్ధిచెప్పి హిందువులకు ధైర్యమిత్తురని నమ్ముచున్నాము.



టాస్కరుగారు

ఇంగ్లాండునుండి హైద్రాబాదుకు ౧ వ ఆగస్టునాడు వాపసువచ్చి చేరుదురు.

—

పట్టాభి

పట్టాభి సీతారామయ్యగారు వారము దినములనుండి హైద్రాబాదులోనుండి వాపసు వెళ్లినారు.

—

౧౩ ఇంచులు

గతవారము ఉస్మానాబాదులో ౧౩ ఇంచులకు పైగా వర్షము గురిసినది.

—

సాహెబ్జాదా

మీర్ అక్బరలీఖాన్ గారు కేంబ్రిడ్జిలో తాము చదువు పరీక్షలో నుత్తీర్ణులైనారు.

—

ఖూనీ

గతవారము ఉస్మానాబాదు జిల్లాలో నల్లా గ్రామము పటేలగు మధ్వారావు బోరీ అను వాగి రులో వస్త్రలు నసూలు జేయుచుండగా కొందరు రైతు లతనిపైబడి అతనిని గొడ్డండ్లచే నరికి చంపి పోయిరి.

—

గజదొంగలు

యల్. శంకరనారాయణరావుగారు ఎం. ఏ. ఎల్. ఎల్. బి. గారు శుక్రవారమునాడు రామకృష్ణహారాజులో సామానులకొందమని రు.౫౦ నోట్లు జేబీలో పెట్టుకొని వెళ్లిరి. సవాలు చేయుటకు పూర్వము జేబీలోని నోట్లను తడవిచూచుకొనగా నవి మాయమైయుండెను. వకీలుగారికే టోపీవేసిన దొంగ యెంతటి గజదొంగయోయేమో!

—

దానము


రాజా ఇందర్‌కరణ్ బహద్దరుగారి కుమారులగు శ్రీరాజకరణ్‌గారు సోమవారమునాడు సికింద్రాబాదులోని కిస్ బాలికా పాఠశాలకు దర్శించి ౧౦ మేజాలు ౧౦ కుర్చీలు దానముగా నిచ్చుటకు వాగ్దానము చేసిరి.

—

నం॥ ఘ॥ నిజాముగారు

శ్రీ ప్రభువుగారు ౨౮ వ తేది (జూలై) బీదరుకు వేంచేయుచున్నారని సంగతి తెలియుచున్నది. అచ్చట వారు ౮ దినములుందురు. ముందు నెలలో శ్రీవారు ఔరంగాబాదుకు వెళ్ళుచున్నారు.

—



దీని భావమేమి తిరుమలేశా!

గష్తీనిషాన్ ౫౩

మూడు నెలల పరిమితి దాటి

నేటికి ౧౪౦ దినములైనది.

విచారణ

ప్రభుత్వపు అవఖాపు మొహతమీములగు మోల్వి సయ్యదు మహమ్మదు యాఖూబుగారి విమర్శనాపూర్వక నివేదికపైన విచారణమహమ్మదుయార్జంగు యింటిలో జరుగుచున్నదని తెలియుచున్నది. ఈకమిటీయందున॥ నాజరుయార్జంగు బ॥ న॥ లతీఫుయార్జంగు బ॥ న॥ బహాదురు యార్జంగు బ॥ మొదలుగాగలపలువుర ప్రముఖులు గలరు. ఈ అంజుమన్ హైద్రాబాదు పాయగాలనుండిగొప్పమొత్తము ప్రతిసంవత్సరము సహాయము దొరుకుచుండునట. అదిగాక ప్రభుత్వమువారి అన్యాయానురాగము వలన "ఉమూరె మజహబీ, (మతశాఖ) శేగావలన ౪౮ వేల రూప్యముల మొత్తము ప్రతి సంవత్సరము సహాయము దొరుకునట. మొహతమీముగారి రిపోర్టు పరిశీలన జరుగుచున్నదట. ఈ విచారణా ఫలితము ప్రజలకు తెలియపరచెదరో లేదో చూడవలసియున్నది.

—

అమరావతి జైలులో ఖైదీల దుస్థితి

నాగపూరు మ్యునిసిపాలిటీలో అడ్జర్న్మెంటు

అమరావతి జైలులో శాసనోల్లంఘన ఖైదీల నందరిని ప్రత్యేకముగ నాగపూరు మునిసిపాలిటీ సభ్యుని, ఉద్యోగిని చాల హీనముగా చూచుచున్నందులకు, నాగపూరు మ్యునిసిపాలిటీవారు 15 నిమిషములు అడ్జర్న్మెంటు గావించిరి.

హోము మెంబరు రాఘవేంద్రరావుగారు అమరావతికి పోయియున్నారు, అచట వారు జైలు నకూడ చూచివచ్చెదరు.

—

రూయికర్ గారి కేసు

మాలవ్యా ప్రభృతులనుసాక్షులుగా బిలిపించుటకు కోర్టు నిరాకరణము

—

కార్మిక నాయకుడు రూయికరుగారి కేసులో మాలవ్యా, జవహర్లాల్, సుభాష్‌బోసు, గిరి, బఖాలే, సర్కారు, జమ్నాదాసు మెహతాగార్లను సాక్షులుగా పిలిపించుటకు మేజస్ట్రేటు నిరాకరించెను. వారి సాక్ష్యము అప్రస్తుతమని నిశ్చయించెను.

—

అఖిలభారత నిమ్న జాతుల సమావేశము

ఎం. సి. రాజాగారధ్యక్షత వహించుట

"మునిగినను తేలినను మనము హిందువులతో పాటే"

జూలై ౧౦వ తేదిన జరిగిన సభకు దేశమునం దున్న రాష్ట్రములనుండియు ౨౦౦ మంది ప్రతినిధులు వచ్చిరి. సర్ చునీలాలు మెహతా, భూలాభాయి, జే. దేశాయిగారు శ్రీమతి మీరా బేను, ఎల్. ఆర్. తయర్సీ, గోవర్ధనదాసు మురార్జీ, శ్రీమతి హంస మెహతా, డాక్టరు చోయితరాం గారు మున్నగు బొంబాయి నగర పౌరప్రముఖులు చాలమంది గూడ సభకు వచ్చిరి.

సన్మాన సంఘాధ్యక్షుడు బాలూబాజ్జీ పల్వాంకరుగారు మొదట స్వాగతోపన్యాసము నొసగిరి.

సభ జయప్రదముగా జరుగవలెనని కోరుచు. విల్లింగ్డను ప్రభువు, విల్లింగ్డను ప్రభ్వి, సర్ చునిలాలుమెహతా, భాయి పరమానందుగార్లును, మరి పెక్కుమందియును అసంఖ్యాక హిందూ మహాసభ శాఖాసంఘము వారును సందేశవార్తలనంపిరి.

ఎం. సి. రాజాగారు అధ్యక్షకోపన్యాసము నొసగిరి. నిమ్న జాతులవారికి ప్రత్యేక నియోజకవర్గము లుండవలెనని వాదించుచున్న డాక్టరు అంబేడ్కరు, రావుబహాదరు శ్రీనివాసను, ముని స్వామిపిళ్లె గార్లు కాంప్టీలో జరిగిన సభలో వెల్లడించిన అభిప్రాయములను రాజాగారు విమర్శించిరి.

ప్రస్తుతము మనదేశమున శాసనసభల స్థానములకు పోటీజేయునట్టి పక్షములలో నేదోయొక పక్షమున నిమ్నజాతులు చేరవలెనేగాని శాసనసభలలో నున్న నిమ్నజాతుల సభ్యులు ప్రభుత్వ సంఘములలో సభ్యులు కారాదు. [illegible] హిందూమహాసభ వారు మనలను గోరిరి. అందులకు సద్భావ సూచకముగా సనాతన ధర్మావలంబకులు అస్పృశ్యతను తొలగించుచున్నచో సరియని, నేనుదీనిని గూర్చి బాగుగా నాలోచించితిని. ఇతర ప్రముఖులతోగూడి చర్చించితిని. ఎన్నివిధముల జూచినను హిందూ మహాసభవారే దేశమునం దత్యధిక సంఖ్యాకులుగా నున్నారు. అధికారము వారి వశమునందు నందున్నది, మనము వారితో నేకీభవింపవలెను. లేనిచో మనకు బానిసత్వమందెట్టి మేలును కలుగదు. మునిగినను తేలినను మనము హిందువులతోపాటే రాజకీయాది రంగములలో పనిజేయవలెను.

నిమ్నజాతుల హక్కుల విషయమున లోథియను సంఘమువారు చేసిన సూచనలు చాలసంతృప్తికరములుగా నున్నవి. కావున బ్రిటను దొరతనమువారాసూచనలను త్వరలోనే ఆమోదించెదరని నేను నమ్మెదను." అని రాజాగారు వచించిరి.

తీర్మానములు

ఈ సభలో నీదిగువ తీర్మానము నామోదింపబడెను. ఈ సభ నేటి సాయంతనముతో ముగిసినది

(౧) నిమ్నజాతులకు రాజకీయ పరిపాలనము నందు సరియైన లాభముకలుగుటకు సంయుక్త నియోజక వర్గములే యుండవలెను. గాని అన్ని శాసనసభలలోను నిమ్నజాతుల జనసంఖ్యను బట్టి ప్రత్యేకస్థానము లుండవలెను. ఇదియిట్లుల జరుగునను నమ్మకముతో ఈ సిద్ధాంతమును కలిగియున్న రాజామూంజీ ఒడంబడిక నీసభవారామోదించుచున్నారు.

(౨) నిమ్నజాతులకు సరియైన ప్రాతినిధ్యము చేకూరుటకు తగినసూచనలను రాజప్రతినిధికిని గవర్నరులకును జేయుచు వాటినిగూడ బ్రిటనుదొరతనమువారు చట్టములో పొందుపరుపవలెను.

(౩) లండనులోజరిగిన అల్పసంఖ్యాకులు ఒడంబడిక నీసభవారు తిరస్కరించుచున్నారు.

(౪) నిమ్నజాతుల నాయకులును ఏకీభవించి ఒక్కపక్షముగా పనిజేయవలెను.

(౫) వోటునిచ్చుటకు గల అధికారమును బడయుటకు వయసుమాత్రమే అర్హతగా నుండవలెను. గాని విద్య, సంపద, మున్నగువి అర్హతలుగా నుండగూడదు.

ఈ సభ నేడు మధ్యాహ్నము కల్బ దేవిలో భంగవాడీ నాటకశాలలో జరిగినది.

అంబేడ్కరు పక్షము వారు అల్లరిచేయుట

ఎం. సి. రాజా గారు విక్టోరియా స్టేషనుకు రాగానే నల్లజెండాలతో [illegible] అంబేడ్కరు పార్టీవారు [illegible] మంది నల్లజెండాల [illegible] పట్టుకొని విక్టోరియా స్టేషనుకు వెళ్లిరి. "మూంజె రాజా ఒడంబడికను తిరస్కరింపుడు" [illegible] కేకలు వేయుచుండిరి. కాని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అంబేడ్కరు పార్టీవారికి [illegible] కలిగించెను.

[illegible] అంబేడ్కరు పార్టీవారు [illegible] సభాభవనము కడకు వచ్చిరి. అచట సన్మాన సంఘమువారి వాలంటీరులు సభావ్యాకము [illegible] ప్రతి పక్షులను నిరోధించిరి. రెండుపార్టీల వారికి నిమొదట వాక్కలహము ప్రారంభమై చివరకు [illegible] కర్రలతోను రాళ్లతోను కొట్టుకొనసాగిరి. అప్పటికింకను సభప్రారంభము కాలేదు. సభ ప్రారంభించు [illegible] రావలెనని పోలీసువారు మొదట నిశ్చయించిరి. కాని [illegible] [illegible] తెలియుటచే వారు వెంటనే [illegible] [illegible] ప్రయోగించి ప్రతిపక్షులను తరిమిరి. [illegible] లోకొందరిని అరెస్టు చేసిరి. ఈకొట్లాటలో [illegible] మందికి గాయములు తగిలినవి. [illegible] బలమైన గాయములు తగిలినవి. [illegible] అరెస్టుచేసినట్లు తెలిసినది. [illegible] [illegible] జరిగినది. అప్పుడచట దుకాణములన్నియు మూయబడెను. తరువాత సభ శాంతముగానే జరిగినది.

కల్లికోట శిక్షలు

కురుంబర్నాడు తాలూకా సమావేశమున అరెస్టయిన మాధవన్ నంబియారు టి.సి. నారాయణకురుప్ చాథన్ గార్లకు వరుసగా ఎనిమిదేసి నెలలు కఠినశిక్షయు, ఒక్కొక్క నెల విశేషశిక్షయు విధించిరి.

ఖైదీలరోజు అరెస్టులు

జూలై 4 వ తేదీ ఖైదీల రోజున దర్భంగాలో 54 గురు, మాంఘీరులో 34 గురు. ముజఫర్పూరులో 18 మంది అరెస్టయినట్లు తెలియుచున్నది

కలకత్తా అరెస్టులు

నిన్న ఊరేగింపు జరిపినందుకు చౌరింగీహోటలులో ఇద్దరు అరెస్టుచేయబడిరి.

అక్రమసంఘముగా నిర్దేశింపబడిన [illegible] మతము సభ్యులు అస్గరు బుర్రాబజారులో పికెటింగు చేసినందుల కరెస్టు చేయబడిరి.

బొంబాయి ప్రభుత్వ ప్రత్యేక సంఘము

ఖర్చులు తగ్గించి, పరిపాలన విషయమును సలహాచేయుటకు

ప్రభుత్వము వారి ప్రకటన

బొంబాయి ప్రభుత్వమువారు యీ దిగువ ఉపసంఘమును జూలయి 15 న తేదీనుండి నియమించుచున్నారు:—

[illegible] ఎ. ఖానుగారు ఐ. సి. ఎస్. (అధ్యక్షులు) జి. కొలా. [illegible] (సభ్యులు) [illegible] ఐ. సి. ఎస్. (కార్యదర్శి) ఈ రాష్ట్రమునందు పరిపాలనా విభాగములకు సంబంధించిన కార్యాలయములను ఉద్యోగములను గూర్చి బాగుగ విచారించి అనవసరములను మార్పులను సూచించుటకు [illegible] [illegible] [illegible] మార్పులను [illegible] ప్రభుత్వవ్యయము తగ్గించుటకు [illegible] వీరు సలహాచెప్పుదురు. [illegible] [illegible] గూర్చి సూచించుటకు [illegible] వీరికి తోచునట్లు తాత్కాలికముగ కొందరు నియమింపబడుదురు.

[illegible] సర్వీసుల [illegible] ఉద్యోగముల) గూర్చి వీరు విచారింపరు. పరిపాలనావ్యయము యెంతవరకు [illegible] తగ్గించి పరిపాలనా సౌకర్యము [illegible] యీ సంఘమువారు సహాయ్యము [illegible] మరియు వివిధశాఖల మధ్య [illegible] స్థానిక సంస్థలు (లోకలు బోర్డులు) ప్రభుత్వమునకు గల సంబంధములు [illegible] మార్పులను గూర్చియు వీరు సూచింతురు.

జవహర్లాలు ప్రభృతుల అనారోగ్యము

ప్రభుత్వ ప్రకటన [illegible]:—

[illegible] [illegible] [illegible] ప్రకాశము [illegible] సత్యాగ్రహ ఖైదీలవిషయమై [illegible] తెలుపబడినది. పండిత జవహర్లాల్ నెహ్రూగారు డేరాడూను వచ్చినప్పటినుండి యింతక మెరుగుగానున్నారు. ఇప్పటికిని అనుదినము సాయంత్రము కొద్దిగా ఉష్ణము హెచ్చుచున్నది. కుడివైపున ఊపిరితిత్తిలో చెమ్మ జేరియున్నది. వారిజాడ్యమును బాగుగా నిర్ణయించుటకు సివిల్ సర్జను ఎక్సురేపరీక్ష కాజ్ఞాపించినాడు. దీనిఫలితమును నిరీక్షించుచున్నారు.

పండిత గోవిందవల్లభపంట్ గారు డేరాడూను వచ్చినప్పటినుండి మేలుగా నున్నారు. కాని యింకను వారికి నెప్పితొలగిపోలేదు. భయపడవలసిన లక్షణము లేమియులేవు

శివప్రసాదగుప్త గారు మేనెలలో మలేరియా జ్వరము వచ్చి బాధపడి ఇటీవల విముక్తులయినారు. శ్రీ ప్రకాశంగారు హలబర్గకమునకు ఆసుపత్రిలో చేరిరి. కొంచెము బాగుపడిన వెనుక బయటికివచ్చిరి. జైలులో వారు కొద్దిగా బరువెక్కిరి.

బొంబాయిలో రౌండుటేబిలు సభ్యుల సమావేశము

సహాయనిరాకరణమును తీర్మానించుట.

జూలై ౯ వ తేదీనాడు చిమన్‌లాల్ సె. తల్వాడుగారి గృహమున అతి ముఖ్యమగు సభ జరిగినది. సభకు పత్రికా విలేఖరులను రానీయలేదు. సర్ పురుషోత్తమదాసు ఠాకూర్‌దాసు, రైౖ॥హా॥ వి. ఎస్. శ్రీనివాసశాస్త్రి, ఏం. ఆర్. జయకరు, ఏ. రంగస్వామయ్యంగారు, ఎన్. బి. తండే, బి. శివరావు, దీ॥ బ॥ మోచర్ల రామచంద్రరావు సి. వై. చింతామణి, బి. వై. జాదవు, సర్ పిరోజి సెతనా, సర్. కొవాస్జిజహంగీరు, ఎన్. ఎం. జోషీ గార్లు, మున్నగువారు వచ్చిరి.

మూడుగంటలసేపు చర్చ జరిగినది.

“ ఇపుడు ప్రకటింపబడిన విధానములో మార్పు జరుగనిచో మే మిటుపైని రాజ్యాంగ విధాన నిర్మాణమునందు దొరతనము వారితో సహాకార మొనరింప జాలము” అను నిర్ణయమును సభ్యులు అంగీకరించిరి. ఈ సభకు రాజాలని వారి కందరికిని యీ నిర్ణయమును తంతి వార్తలద్వారా తెలిపిరి. వారి అంగీకారము రేపు మధ్యాహ్నము మరల సభ జరుగులోగా తెలియనుగాన రేపటి సభలో నిర్ధారణ చేయబడును. అపుడు యీ నిర్ణయము రాజప్రతినిధికి తెలుపబడును.

రౌండుటేబిలు సంఘసభ్యుల సభవారి ప్రకటన

జూలై ౧౦ వ తేదీ మరల రౌండుటేబిలు సంఘసభ్యుల సమావేశము జరిగినది. నేడు సాయంతనముతో సభ ముగిసినది. పిమ్మట సభవారీ ప్రకటనచేసిరి.

“ జూను నెల ౨౭ వ తేదీని పార్లమెంటుసభలో ఇండియా మంత్రి చేసిన ప్రకటనగూర్చి యిందులో సంతకములుచేసిన మేమందరమును చాల శ్రద్ధగా నాలోచించితిమి. దానిని గూర్చి దరిమిలాను చేయబడిన వ్యాఖ్యానము లన్నిటినిగూడ చదివితిమి. ఈ నెల 7 వ తేదీని ఇండియామంత్రి చేసిన రెండవ ప్రకటననుగూడ చదివితిమి. 1929 అక్టోబరులో 1930 జులైలోను ఇర్విను ప్రభువును, 1931 డిశంబరులో ప్రధానమంత్రి మక్డనాల్డుగారును వివరించిన రౌండుటేబిలు సభావిధానమునందలి అంశములకును భావములకును కూడ నిపుడు జూనునెల 27 వ తేదీని హోరుగారు చేసిన ప్రకటనలోని క్రొత్తవిధానము కేవలము విరుద్ధముగా నున్నదనియే మేము స్థిరపరుపవలసి వచ్చినది. దొరతనమువారి అభిప్రాయము మారిన దనుటకే నూతన విధానమే నిదర్శనమై యున్నది. ఎటులయినను ఎట్టి సంతృప్తికరమగు రాజ్యాంగ విధానము నేర్పరుచుటకు రౌండుటేబిలు సంఘసభ ఉద్దేశింపబడెనో అట్టి సంతృప్తికరమగు రాజ్యాంగవిధాన మీ నూతన విధానమువలన నెంతమాత్రమును లభింపజాలదు. అందువలన ప్రస్తుతమున్న అనర్థములు మరింత అధికమగుటయే తటస్థించును. కావున మేము దొరతనమువారికి సహాకారము చేయుటకు రౌండుటేబిలు సభావిధానము ననుసరించుట ముఖ్యమగు షరతుగా నుండవలెనని మేము నిర్ధారణగాను ఖండితముగాను తెలుపుచున్నాము” అని ప్రకటనలో తెలుపబడెను.

సర్ తేజబహాదరు సప్రూగారును ఎం. ఆర్. జయకరుగారును సలహాసంఘ సభ్యతలకు రాజీనామాల నిచ్చుట యీసభవారికి చాల ఆమోదకరముగా నున్నదని వారికిద్దరికిని తెలియజేయుటకు ఈ సభాధ్యక్షున కధికారమియ్యబడెను.

ఎన్. ఎం. జోషీగారు రాజీనామా నిచ్చుట

బొంబాయి, జూలై 9:-

సలహాసంఘ సభ్యతకు సప్రూ జయకరుగార్లు రాజీనామాల నిచ్చుట సమంజసమేయని రౌండుటేబిలు సభవారామోదించిరి. ఎన్. ఎమ్. జోషీగారు గూడ సభ్యత్వమునకు రాజీనామానిచ్చిరి.

రాజేంద్రప్రసాదుగారి ఆరోగ్యము

బాబురాజేంద్ర ప్రసాదుగారు హజారిబాగ్ జైలునుండి జూన్ 24 వ తేది విడుదలయై జ్వరముతో బాధపడు చుండిరి. ఇపుడు జ్వరము నిమ్మళించినది డాక్టర్లు యెక్కడికిని కదలవద్దని శాసించినారు రాజేంద్రబాబుగారు చప్రాజిల్లాలో స్వగ్రామమైన గిరిజయమున ప్రకృతమున్నారు.

తెనాలి

గుంటూరుమండలసభ అరెస్టులు

గుంటూరుమండల 35 వ రాజకీయసభ తెనాలిలో ది 6_7_32 వ తేదీ షుమారు 50 మంది ప్రతినిధులతో గంగానమ్మ గుడివద్ద తల్లాప్రగడ విశ్వసుందరమ్మగారి అధ్యక్షతను సభజరిపిరి. చాలామంది ప్రేక్షకులువచ్చిరి. గాంధిటోపీలతోను జాతీయజెండాలతోను పూలమాలికలతోను అచ్చువేసిన అధ్యక్షోపన్యాస ప్రతులును తీర్మానములును పెట్టుకొనియుల్లు చేసిన ఆహ్వానసంఘము అధ్యక్షోపన్యాస ప్రతులను పంచుచు పెద్దబజారునుండి వెళ్లుచుండగా గాంధీ చౌకువద్ద వీరిని పోలీసువారు ఎనుబోతుని ఉత్సవమును లాటీలతో చెదరగొట్టిరి. చాలామందికి దెబ్బలుతగిలినవి. ఆహ్వానసంఘ కార్యదర్శి రాయప్రోలు రామమూర్తి బి. ఏ. గారికి కంటిమీద బలమైన దెబ్బతగిలినది.

మొత్తము 26 మందిని అరెస్టుచేసి తెనాలి సబ్‌జైలులో యుంచిరి.

మండలసభ జరుగకపూర్వము అరెస్టుచేయబడి వారిని 60 మందికిగాను చాలమందిని వదలిచేసిరి గుంటూరు సబ్‌జైలులో 19 మంది తెనాలి సబు జైలులో 6 గురు ఉన్నారు. ఇప్పటికి మొత్తము జైలులో నున్నవారు 51 రు అని తెలియుచున్నది. (ఆంధ్ర)

సి. రాజగోపాలాచారిగారి విడుదల.

సి. రాజగోపాలాచార్యిగారిని జూలై 9-నాడు ఉదయమున వెల్లూరు చెరసాలనుండి వదలిరి. నేడుసాయంకాలము ఆయన ఆటనుండి ఓరుపాలంగోడుకు వెళ్లెదరని తెలిసినది.

నలదమయంతి

అదృష్టవశమున 29వ తేది జూలై నాడు శ్రీమైలవరం బాలభారతి సమాజంవారి నాటకంజూడ్డం అయింది. నేనుపడ్డఆనందం మా ఆంధ్రసోదరులకు పంచాలని నాయూహ. కుతూహలపడుతూవుంటారు కాబట్టి చెబుతానుకొంచెం.

రాత్రి 10-30 గంటలైంది. హాలంతా యీలలతో నిండిపోయింది తరువాత సౌజ్ఞ్యా(?) వచ్చాయి గొంతుకలు చిరిగిపోడా పోతున్నాయి ఇంకా మూడవగంట కొట్టలేదని యీహాడావిడం తాను సరే యెట్లాగయితేనేమి కొంచెం ఆలస్యంగా హారతిచ్చేసారు, కొంతమంది గ్రుడ్లు మిటకరిస్తూ చూస్తున్నారు. ఇంకా కొందరికి ఆలస్యంగా మొత్తేకని మంట తగ్గకపోయింది కాబోలు అల్లరి మానలేదు.

ఒక్కసారిగ వచ్చారండి యింద్రాది దేవతులు ఏమేమొ మాట్లాడారు. ఆమాట లేమిటో మనకెట్లా తెలుస్తాయి. అంతా గల్లంతై తేను! తరువాత నలమహారాజు వేషమువేసిన వేమూరి గగ్గయ్యగారి ప్రవేశము ఎటులయిన ప్రజాపరిపాలన దుర్ఘటంకాదు! అట్టి పరిపాలన చేస్తున్న నలమహారాజుగారికి పోర్షన్ చదవటానికి తీరుబడెక్కడుంటుంది? వేగుమాపిన నటనాకౌశల్యాన్ని పొగడడానికి యీ నోరు చాలదంటె నమ్మను. దమయంతియందు ప్రేమ చూపేటప్పుడేం పాచిక లాడేటప్పుడేం, భార్యసమేతుడై అడవులకు పోయేటప్పుడేం భార్యను విడిచేటప్పుడేం! మాబాగా చేశారు. మొత్తముమీద యేదోరసం ఒప్పించారు ఏంరసమని అడ్గితే నేచెప్పలేను నామాంకి నాపక్కనాన్నే హితుడుండి «కీరసం జేసాడేమిటోయి» అన్నాడు.

ఇక దమయంతీవేషముగాదు దమయంతే గాబోలు ప్రవేశించి ఒళ్లుపెరిగేటట్లుగా పాడింది పద్యాలు, పాటలూను నలచక్రవర్తితో సంభాషణ, స్వయంవరము, భర్తతోగూడ అడవులకు వెళ్లడం, గగ్గయ్యగారిని విడిచినపుడు దుఃఖం, (యిచ్చట శాంతి రసం బాగా ఒప్పింపబడింది) మొదలయినవి సంజీవరావుగారు బాగా అభినయించారు. ద్వందశరీరులు కదలలేరని తెలిసే మేమంతా నాటకానికి వెళ్లాం లెండి.

మధ్యవాళ్లతో మనకేం బాహుకుడు వస్తాడని ఆదురాంగావున్నారు అంటాను. వచ్చాడయ్యా రంగానికొచ్చిందిమొదలు «ఆహా"లతో పోర్షన్ రాని లోటుతీర్చి లోపలికి గంతేసారు. నా పక్కనున్నాయన «యీయనేనా నాట్యాచార్యగారు:" అని అడిగారు. తెలిసడిగాడో తెలియక అడిగాడో గ్రహించలేకపోయా. అంతా «వున్నదేమో వున్నాం బాహుకుడు స్పీచ్ విని పోదాం యిళ్లు" కన్నారు. ఎట్లాగైతేనేం లేవబోయి లేవబోయి కూర్చున్నారన్నమాట. సూర్యనారాయణగారు కాదు బాహుకుడు వుత్తరం చదివేటప్పుడు చేసిన ప్రయత్నాలు కొంచెం సాఫల్యాని కొచ్చాయి. తరువాత «ఇదికలయా. కల్లయా" అంటూ ప్రారంభించారు. అన్నట్లు యీలోగా విరహవేదన చూపించారు. ద్రౌపదిలో దుర్యోధనుడిక్కడికెందుకొచ్చాడా అనుకున్నా నామటుకునేను. ఒకవేళ బాహుకుడు దుర్యోధనుడైనాడేమో అని సమాధానం చెప్పుకున్నారెంటూ కలిసేసి అనుకోండియీగోలంతా యెందుకు! చివరకు వారిస్పీచిలో, కుర్చీలు, బల్లలు పడేసి తాను పడిపోయాడెందుకో. చివరకు భారతితో సంభాషణ, పుత్రవాత్సల్యము బాగాసూచించారు

(క్రీపు) హెయిర్ అయిపోయింది కాబోలు, ఋతుపర్ణుడికి మీసాలు తక్కువయ్యాయి అంచేత ఒక నీలం చొక్కాతోనే సర్దుకమిచ్చారు. రాజుగదా అదేమంటారేమొ మీరంతాను, చాకలాడు యింకా బట్టలు తేలేదు లెండి.

ఇంద్రసేనుడు పాడిన మూడుపద్యాలు గుమ్మగాపాడి ఒన్సుమోరులు తెప్పించుకున్నాడు.

చివరకి గగ్గయ్యగారువచ్చి మంగళహారతిచ్చేరు. ఇంతే సంగతులు.

ఇట్లు
జ. పూర్ణచంద్రరావు

విచిత్రము

నీటిలో నివసించు యోగి

ట్రావెంకూరుసంస్థానమునకు జెందిన కురంగపల్లియను గ్రామమునందొక యోగి నీటిపై తేలాడుచుండు జోయులతని అపాయస్థితిలో నున్నాడని తలంచి భూమిపైకి తేగానే, ఆయోగి చలివేబాధపడుచు మరల తన్ను నీటిలోనే విడువుడని ప్రార్థింపగా దేవాలయ తటాకములో విడువబడెను. చేతులు కాళ్ళు ముడుచుకొని పక్కపై పండుకొనునట్లే యతడు నీటిపై పడుకొని తేలియాడు చుండెను. ఈసంగతి పోలీసువారికి సమీపముననే యున్న మావిలికేరాయను యొక పెద్దగ్రామమున కతని చేర్చిరి. అతని యోగాభ్యాసము వలన యిట్టి చిత్రస్థితిని గడించి దాదాపు గత యిరువది వత్సరములనుండి నీటిలోనే జీవించుచున్నాడట. అతనింకెన్నియో విచిత్రచర్యలు చేయ సమర్థుడట.

కోతిని బోలిన బాలిక

డచ్ డార్విన్ అని ప్రసిద్ధిగాంచిన ప్రొఫెసరు శెర్నాల్టు మోష్యగారు కోతిశరీరము వలె శరీరముగల యొక బాలికను బ్రిటిషు వలుస రాజ్యములో కనుగొనిరి. బాలిక యొక గౌరవ కుటుంబమునకు జెందినది. కావుననే ప్రొఫెసరుగారు ఆమె తలిదండ్రుల పేరు తెలుప నిరాకరించిరి. బాలిక ముఖము మిగత అంగము లన్నియు సామాన్యముగనే మానవాంగముల పోలి అందముగా నున్నవట. రొమ్మునుండి మోకాలివరకున్న భాగము, మాత్రము పూర్తిగ కోతినిపోలి యున్నదట. బాలిక తలిదండ్రులు శాస్త్రీయ పరిశోధనా కనుకూలము కల్పించు దృష్టితో బాలికయొక్క అంగమును నిరాటంకముగ పరీక్ష చేయ నిచ్చిరి. మానవులు వానర సంతతి నుండియే కలరను డార్విన్‌గారి వాదనను సాదృశ్యముగా బలపరచుట కింతకన్న యెక్కు దుదాహరణ మిదివరకు లభించలేదని శాస్త్రజ్ఞుల అభిప్రాయము ప్రపంచమందలి సుప్రసిద్ధ శాస్త్రజ్ఞులందరీ బాలికను పరీక్షించి శాస్త్రపరిశోధనకు త్వరలోనే గడంగనున్నారు.

నాగపూరులో బ్రిటిషుపతాకమును తగలబెట్టుట

ముగ్గురి అరెస్టు

నాగపూరు, జూలై 8:— ఒక కాంగ్రెసు వలంటీరు జిల్లా కోర్టుమీద నెగురుచున్న బ్రిటిషుపతాకమును క్రిందికిలాగి తగులబెట్టెను. పోలీసులువచ్చి అతనిని మరిద్దరు కుఱ్ఱవాండ్రను అరెస్టుజేసిరి.

ఫ్రీప్రెసు సంపాదకునిమీద షౌకతాలిగారి కేసు

కేసు సెప్టెంబరు 2 వ తేదికి వాయిదా వేయబడుట

ఫ్రీప్రెస్సు సంపాదకులు సదానందుగారిమీద ప్రింటరు, పబ్లిషరు, వాడ్కర్ని గారిమీదను షౌకతలీగారు తెచ్చిన కేసు యీనాడు జన ప్రిధాన మేజస్ట్రేటుగారి ఎదుట తీర్పుకువచ్చెను. షౌకతలీగారు మూడునెలలు అమెరికాలో ఉపన్యసించుచు పర్యటనము సలుపుదురు, వీరు అమెరికా అక్టోబరు 15 తేదీ చేరదలచిరి.

ఇరుపక్షముల వకీళ్ళు ముందుగా మేజస్ట్రేటుగారితో సంభాషించిరి. తుదకు కేసు సెప్టెంబరు 1వ తేదికి వాయిదా వేసిరి.

రాయబార మనవసరము

జయపుర సంస్థానమందు యిటీవల మత కలహములు జరిగియుండెను. హిందూమహాసభ కార్యదర్శిగారు హిందువుల కష్టనిష్ఠురము మహారాజావారి సముఖమమున మనవి చేసుకొనుటకు రాయబారము పంప నిచ్ఛగింపగా, మహారాజుల వారు నిరాకరించిరట.

కష్మీరుమహారాజుగారి విశాలము

ఘనతవహించి కష్మీరు మహారాజుగారిటీవల జరిగిన అల్లరుల సందర్భమున కోటిలీ భిరంపురము రాజోరి తహశీళ్లలో, వినాశన మొనర్పబడిన గృహముల పునర్నిర్మాణార్థము ఈ సంవత్సరపు అంచనా పట్టియందు లక్ష రూప్యములు మంజూరీ చేసియుండిరి, మిరిపురము తహశీలులో కూడ కూలగొట్టిన ఇండ్లను తిరిగి కట్టుటకుగాను మరల యీబదినాలుగు వేల రూప్యములు యొసగుటకు ప్రకటన యొసగిరని అచ్చటి ప్రభుత్వ ప్రకటన శాఖాధికారి తెలుపుచున్నాడు.

ఒక స్త్రీ ముగ్గురి మగశిశువుల కనుట
ఇద్దరు సజీవులై యుండుట

తిరువారూరు,

కురిక్కరై రైల్వేస్టేషను సమీపముమున్న పెరుంతేలకూడి గ్రామమున నొక విశ్వబ్రాహ్మణ యువతి ముగ్గురి మగశిశువులను కనెను. అందులో ఒకటి ప్రసవించిన అరగంటసేపటికే చనిపోయెను. మిగిలిన యిద్దరు సజీవులై యుండిరి.

దాసుగారి తమాష

(ఒకరు)

రాజమహేంద్రవర నివాసియగు కొమ్మూరి బాల బ్రహ్మానందము అను విశ్వకర్మ కేవోనాలుగైదు హరికథలను పఠించి హైదరాబాదు సికింద్రాబాదులలో రెండు సంవత్సరములనుండి హరికథలను చెప్పుచున్నవాడు.

ఇతడు హరికథ చెప్ప బోట్లన్నిటను అప్పుడప్పుడు బ్రహ్మశ్రీ చళ్లపిళ్ల వెంకట శాస్త్రిగారు శ్రీ పాదకృష్ణమూర్తిగారి శిష్యుడనియు, యిట్టి శిష్యులామూర్తిగారి యొద్దకు లెక్కకు మిక్కుటముగా వచ్చుచుందురనియు, దాసుగారు మూర్తిగారి శిష్యుడననియు. యిట్టి శిష్యులందరిలోను తానే ప్రాముఖ్యుడగు శిష్యుడననియు జెప్పుకొను చున్నవాడు. కవిరాజ రాజేంద్రులగు శాస్త్రిగారికిని, కవిరాజ సుమూర్తిగారికిని. వయసునందేమి, పాండిత్యమునందేమి, కవితాపటిమ యందేమి, అనుభవమందేమి, యింకెన్నియో విధములగల తారతమ్యము మనయాంధ్ర సోదరులందరకు తెలియనిదికాదు. శాస్త్రిగారి గురుత్వమెట్టిదో మనకు తెలియనివారుగారు ఆంధ్రకవితా లోకమునకు ప్రాముఖ్య కలి శిఖామణియగు బ్ర॥ శ్రీ॥ శాస్త్రిగారిని యల్పమానవుడొకడు నిందించుట తెలిసిన నమ్మహా మహునకు కలుకజనింపదుగాని, తదభిమానులమగు మాకును, మాయాంధ్ర సోదరులకును వ్యసనము లెల్ల విరియుచున్నది.

శాస్త్రిగారిని, నిందించుపోటుల మే మతనికి నగుబుద్ధి జెప్పియుంటిమి. అంతటిలో మానక తాను చెప్పిన హరికథలకు నిది మంగళా శ్లోకమని భావించి కాబోలు శాస్త్రిగారిని విడువక నిందించుచున్నవాడు. ఆబాల గోపాలముగ నాంధ్రులందరచే గొనియాడబడు శ్రీ శాస్త్రిగారిపై నితనికింత బద్ధ వైరమునకు విచారణవలన తెలిసినది.

ఇతడు „శ్రీ రామకథాలహరి" యనునొక గ్రంధము వ్రాసెను. అది యక్షగానమును గాదు, బొబ్బిలిపాటయును గాదు, అన్యంతము లెట్లుండవలయునో యట్లుండక, కబంధుని వలె గుంపించుచు, రాగమునకు తాళము పొందక, తాళమునకు రాగము సరిపడక, పాటలు కొన్నియును, వ్యాకరణమునకు వైధవ్య సంప్రాప్త ముహూర్తముపడె. ఛందస్సునకు సంకెలల వేయనేలెంచు [illegible] శ్రీ మోతే నారాయణరావుగారి కంకితము నొసంగెను. ఈ వైవ్య పరభూయిష్టమగు గ్రంధమును, బ్రహ్మశ్రీ శాస్త్రిగారి విమర్శనకు బంపెనట. ఆకవిరాజ శేఖరుడా దాసని [illegible] వేయుచు, తగుబుద్ధి జెప్పి యిట్టుల భాషా కన్యకకు కళంకము తేవలదు, చింపి పారవేయుమని చెప్పి, యిష్టమున్నచో వ్యాకరణము, ఛందశ్శాస్త్రములతో పాటు కొన్ని కావ్యములను, బండితో త్తములయొద్ద సక్రమముగ బఠించి, పిమ్మట నేదైన వ్రాయదలంచుమని, హితవు బోధించెనట. ఇతడా శాస్త్రిగారి ప్రత్యుత్తరమున కెంతయు గినిసి, వారిని సరకుచేయక బ్ర॥ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిగారి యొద్దకు పుస్తకమును తీసికొనివెళ్లి ఒక భక్తి కొంత యభినయించి రెండుమూడు పద్యములు వారిపైన జదివి మూర్తిగారిచే నొక పీఠిక వ్రాయించుకొనెను.

ఆంధ్రసోదరులీ పుస్తకమును చూచిన తప్పుల తడక యని తెలిసి కొనకపోరు. ఉదకు వెంకయ్య, అబ్బయ్యవాయి డుగార్ల వ్యాకరణము చదివిన బాలురు సహితము శతధాత్రి మించ గూడని తప్పులు బట్టగలరని నానమ్మకము.

„హరికథా కళనాంధ్ర లోకమునందంతట, పెంపొందింపజేసి, సత్కవియై, పండితుడై, గాయక శిఖామణియైన ఆదిభట్ల నారాయణ దాసుగారిని, యీతడు తన హరికథోపన్యాసమునకు సమానముగ జెప్పలేడనియు, యింకెన్నియో మాటలను సాధారణముగా ప్రతి హరికథా సందర్భమున స్వయముగ జెప్పికొనుట, నితనికి జీవగఱ్ఱయై యున్నది.

ఈ హైదరాబాదునందు గౌలిగూడెము శ్రీరామభక్త సమాజమున గత సంవత్సరము శ్రీరామ నవరాత్రోత్సవమున, నితడు హరికథలను జెప్పుచు, మాసములో వీసము హరించినట్లు, స్వీయధనమును కొంత యాచకధనమును బెట్టి సువర్ణ మంజీర మొకటి చేయించుకొని „రామభక్త సమాజమువారు తన సంగీత సాహిత్య పాటవమునకును, నవరస సంభరితమగు తన హరికథనమునకు మెచ్చి, యద్దానిని చేయించి బహూకరించిరి" రని వారికి తెలియకనే, హరికథాంత్య దినమున సామాజిక మంటపమున ప్రచురించినాడు. ఈ దౌర్జన్యమును గమనించి, సామజిక కార్యదర్శులు నిరోధించిరి. పై సత్యనారాయణ సమాజమువారిపై బూతుల పంచాంగమువిప్పి, ముష్టియుద్ధమునకు సన్నద్ధుడై. బలవంతమున, నామంజీరమును హరిదాసు కాలికివేయించి ధన్యుడయ్యెను.

మ॥ రా॥ శ్రీ మోతే నారాయణరావు గారికి వ్రాసి యిచ్చిన „శ్రీ రామకథాలహరి" లో గ్రంధాదియందు కృతిపతికి నగణము ప్రయోగించి యా మహనీయుని కొంపకు అప్పులనిప్పు తగిలించెను. ఈరగణము అగ్నేయముగదా? ఇద్దానిని గ్రంధాదియందు ప్రయోగించ కూడదుకదా! అట్టుల ప్రయోగించిన స్వీకరించినవారికి యష్ట కష్టములును కంఠాభరణము లౌనని ఛందశ్శాస్త్రము ఘంటారవముగా ఘోషించుచున్నదికదా! మరి యీతనికి ఛందశ్శాస్త్ర వాసనయించుకేని సోకినచో నిట్టి యజ్ఞానపు పనులజేయునా?

స్వల్ప విద్యయునులేని యీ హరిదాసు మెసల్పను జూచియో లేక నాతనిపై ప్రేమ జేతనో తెలియదు, ఆంధ్ర భాషా సేవకులగు సుబ్బరాజుగారితని తెలివితేటలను బాగుగా గమనింపక యోగ్యతాపత్రమును పేరితో నితనిపై పద్యములవ్రాసి చదివి, యచ్చువేయించి పంచెనట. ఎంతటి గౌరవము సంపాదించెను? పాపము యేదో యిచ్చిరికదాయని సంతసించక గర్వము కలయించి వాటినే [illegible] ప్రలసభలో అప్పటి తేదీని మాత్రము తీసివేసి, యీ హరిదాసును, సత్యనారాయణము స్వయముగా అచ్చు వేయించుకొని పంచిపెట్టుకొనుచున్నారట. ఎంతటి విద్యాభూషణుడైతె సన్మాన పద్యముల వ్రాయవలెను? సుబ్బరాజుగారికి మతిపోయినదా? సానిమేళపు సంతయైనది పద్యముల వ్రాసివేయుట. పాపము వ్రాయక వ్రాయక ఆరంభ కవిత్వ శూరత్వము జూపియుందురు.

యీ యాడంబర కవుసాలి యాగడములు మాన్పజేసెడి పండితులీ పురమునలేరా? పండితులో కనులువిప్పి చెప్పలొగ్గుచున్నారా? నిజాం రాష్ట్రము పండితులు. సత్కవులు లేక యంధీభూత మైనదా!

సప్రూ జయకరుగార్ల రాజీనామాలు

సలహా సంఘపు సభ్యతలను త్యజించుట

అలహాబాదు, జూలై ౯:—

రౌండుటేబిలు సలహాసంఘ సభ్యులగు సర్ తేజబహదరు సప్రూగారు రాజీనామా నిచ్చిరి. ఎం. ఆర్. జయకరు గారును రాజీనామా నిచ్చిరని బొంబాయినుండి తంతివార్త వచ్చినది.

సప్రూగారింకను అస్వస్థులుగానే యున్నారు. ఆయన నేడు కోర్టునకు వెళ్లలేను. గాన బొంబాయి సభకు వెళ్లజాలరు.

ఆంధ్రుల ఉన్నతి పాఠశాల

ఆలంపూరు తాలూకాలో నేరిపల్లె వేంకట రామారెడ్డిగారు యింటి పెండ్లి సందర్భమున ౧౦ రూపాయిలు కల్దారులు పై పాఠశాలకు చందాగా పంపినారు. కృతజ్ఞతతో స్వీకరించితిమి. ఇట్టులే యితరులును చేయుదురని కోరుచున్నాము.

ఇట్లు

మా. హనుమంతరావు

సు. ప్రతాప రెడ్డి

కార్యదర్శులు.

చెరువులోమునిగిపోయి మృతినొందుట

స్నానమునకై వెళ్లగా అపాయము ప్రాప్తించుట

తిరువెళ్లలో ౧౪ సంవత్సరముల వయస్సుగలనొక నాహౌరుయుపాలి ౭ సంవత్సరముల వయస్సుగల తనతమ్మునితో గూడి యింటిసమీపమున నున్న చెరువునకు స్నానమునకై వెళ్లిరి. పిల్లవాడు మొదట లోతునీళ్ల లోనికివెళ్లి ఒడ్డునకు వచ్చుటకై శ్రమపడుచుండెను, అంతఆబాలిక తమ్మునిసహాయపడ యత్నించిలోనికిపోయెను. అంతయిద్దరును నీటిలో మునిగి మృత్యువునొందిరి.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (లిమిటెడ్)

కేంద్రస్థానము బొంబాయి

ఇతరులచే నిలువ చేయబడిన పెట్టుబడి	రు 3,36,00,000
తిరిగి వాపసు యివ్వబడిన పెట్టుబడి	రు 1,68,00,000
భాగస్థులయొక్క రిజర్వుడు లైబులిటీ	రు 1,68,00,000
రిజర్వు మరియు కంటిజెన్సీ ఫండు	రు 70,00,000

భారత దేశమునందలి ముఖ్యపట్టణములయందంతటను దీని శాఖలుగలవు.

స్థానిక శాఖలు:— హైదరాబాదు, సికింద్రాబాదు

చాలా డిపాసిట్లు:— హాలీ, మరియు బీజీ చలామణీలలోగూడ ఖాతాలు తెరువబడును. ఒకే మనిషి రెండు చలామణీలలోగూడ ఖాతా తెరుచుకొనవచ్చును.

సేవింగు బ్యాంకు డిపాసిట్లు:— హాలీ, బీజీ రెండు చలామణులలోగూడ ఖాతాలు తెరువవచ్చును. హాలీకి 3½ మిస్త్రి బీజీ కి ౩ ఇవ్వబడును. ఒకే రెండు చలామణులలోగూడ ఖాతాలు తెరువవచ్చును. నిశ్చయమైన డిపాసిట్లు మరియు కొద్దికాలపు డిపాసిట్లు — దీర్ఘకాలపు డిపాసిటును, కొలది కాలపు డిపాసిటును, రెండు చలామణులలోగూడ సమంజసమైన వడ్డీ రేట్లపై తీసుకొనబడును. వడ్డీ రేట్ల దరఖాస్తుపెట్టి తెలుసుకొనవచ్చును. స్టెర్లింగు డ్రాఫ్ట్లు మరియు టి. ట్రా. .. ఎక్స్చేంజి హైదరాబాదునుండియే పంపబడును.

బంగారు కమ్ములు (Goldbard ..... గారి టంకశాలలో అచ్చొత్తబడిన ... మరియు అయిదుతులముల బంగారు కమ్ములు అమ్మకమునకు సిద్ధముగానుండును.

సేఫ్టికస్టడీ పెట్టబడిన ప్యాకేజిలున్ను మరియు సెక్యూరిటీలు భద్రముగా నుంచు బాధ్యతపై స్వీకరింపబడును మరియు ఆఖరివాల్యుపై మిక్కిలి స్వీకరింపబడును.

అన్నివిధములైన బ్యాంకువ్యవహారములు జరుపబడును.

ది స్టార్ ఆఫ్ ఇండియా

ఏ. అండు జి. అష్యూరెన్సు కంపెని లిమిటెడ్ మదరాసు

ప్రస్తుతపు అవసరములను గురించి ప్రావీణ్యముగల అక్చువరి రా. రా. శ్రీ. కె. బి. మాధవ. ఎం. ఏ. ఏ. ఐ. ఏ. గారొసంగిన అభిప్రాయము.

“ బాహుళ్యమగు కర్షక సముదాయములకును మధ్య తరగతి జనులకును ఇన్ష్యూరెన్సు అఫీసుల సహాయము గలుగవలెనంటే ఇతరదేశములకు నాతివ్యయమును ఇన్ష్యూరెన్సును గురించియు మరణము మొదలగు అవాంతర రక్షణపద్ధతులను గురించియు బోధపరచవలసిన తరుణము ఆసన్నమైయున్నది. కావున డాక్టరు వరిష్ఠతేక శాస్త్రీయమగు స్వల్పవ్యయ పద్ధతులలో నిరివియగు ఇండస్ట్రియల్ ఇన్ష్యూరెన్సు స్కీములను ఆచరణమునకు తేవలసిన అవసరమున్నది.,,

స్టార్ పాలసీయే యీ అవసరములను పూర్తిచేయుచున్నది

ప్రస్తుతము అశాస్త్రీయముగా పనిచేయు చౌకపాటు ఇన్ష్యూరెన్సు కంపెనీలు అసంఖ్యాకములుగా బయలుదేరి ప్రజలను మోసముచేయుచున్నవి. గణితశాస్త్రవేత్తల (అక్చువరి) యొక్క సహాయము నకు తులు లేని యాకంపెనీల బారినుండి తప్పించుకొనుటగూడ ప్రజలకు అవసరమైయున్నది.

గవర్నమెంటు సెక్యూరిటీలు 1,00,000, సంవత్సర ఆదాయము 1,50,000

ఏజన్సీ షరతులు మిగుల లాభదాయకములు

వివరములకు. **ఛీఫ్ సెక్రెటరి హనుమకొండ** వారి ఆఫీసుకు వ్రాయుడు.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

హైదరాబాదు దక్కన్

వడ్డీల వివరము

హాలి సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	3½%
హాలి సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	4%
హాలీ లేక కల్దారు కరెంటు ఎకౌంట్లు	
(జనవరినుండి జూన్ వరకు)	3½%
కల్దారు కరెంటు ఎకౌంట్లు	2%
(జూలై నుండి డిసెంబరు వరకు)	

ఎకౌంట్లు ఒక్కరి పేరనే హాలీలోను కల్దారులోను తెరువ వచ్చును.

ఫిక్సెడ్ డిపాజిట్లు తీసుకొన బడును.

రేట్ల వివరములు బ్యాంకునందు తెలుసుకొన వచ్చును

బ్యాంకు ఉదయం 9 గంటలనుండి తెరచి యుండును.

డి. యస్. శాస్త్రి ఎం. ఏ. సర్టి. ఏ. ఐ. బి. సెక్రటరీ } ఎన్. ఎమ్. ఎస్. విజయం ఏజంటు

కౌర్లు ఖుబూలియతులు ప్రామసరినోట్లు

అనుకూలమగు షరతులు

క్రొత్త పద్ధతులు, మొదలగు నిబంధనలచే తయారు చేసియున్నాము. ప్రతులు మిగులుటలేదు. ఆలస్యముచేసిన దొరకనేరవు. ధరలు తగ్గించియున్నాము. ౧౦౦ కి రు ౨ లు మాత్రమే.

గోలకొండ పత్రికాలయము,
హైదరాబాదు.

శ్రీ ... భవను హోటలు

అబిద్ బిల్డింగు హైదరాబాదు

... భోజనము ... శుభ్రమైన ఫలాహారములు దొరకును, ... సౌకర్యములుగలవు, ... కే. యస్. కృష్ణయ్యర్ ప్రొప్రయిటర్

Sri Krishna Bhavan Hotel

భగత్ లాల్ నారాయణజీ అత్తరు వ్యాపారము

మక్కీ కమాను హైదరాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ విదేశీ అత్తరులు తైలము అగరుబత్తీలు కుంకుమపువ్వు చాయిసబ్బులు మొదలగునవి అమ్మబడును

గోలకొండ బుక్ డిపో

గ్రంథము	వెల
౧. ... చంద్రిక	౧—౮—౦
౨. ...	౦—౨—౦
౩. ...	౦—౩—౦
౪. ...	౦—౫—౦
౫. ...	౦—౩—౦
౬. చార్మినార్ (...)	౦—౨—౦

మరా:— వ్యాపారస్థులకు మంచి కమీషన్ ఇయ్యబడును. కొంటనేవారు తెప్పించుకొనుడు.

మేనేజర్ గోలకొండ బుక్ డిపో
షాహ్రాహ్ బజారు హైదరాబాదు దక్కన్

... మలబద్ధకము, నరములు బలసిపోవుట అగ్నిమాంద్యము, నరముల బలహీనత, ... లగువానికి ప్రపంచ ప్రసిద్ధి బడసిన

ఆతంక నిగ్రహ మాత్రలు

అమ్మోఘమగు మందు

౮౦ సంవత్సరములనుండి ప్రసిద్ధి నున్నది.

32 మాత్రల డబ్బీ 1 కి 1 రూ

4 రూపాయలకు 5 డబ్బీలు

ఉచితము! ఉచితము!

కామ శాస్త్రము

ఆరోగ్యమునకు, ఐశ్వర్యమునకు అభివృద్ధికి చక్కని దారిచూపునది

ఉచితముగా ... కావలసినవారు ఈ క్రిందివారికి వ్రాయుడు:—

ఆతంక నిగ్రహ ఫార్మసి

... మద్రాసు

సన్ లైఫ్ ఆష్యూరెన్సు కంపెనీ ఆఫ్ కనడా

౧౯౩౧ సంవత్సర నివేదిక

అమలులోనుండు అష్యూరెన్సులు	...	...	రు. ౮,౩౫,౯౯,౧౯,౪౫
చెల్లింపవలసిన క్రొత్తఅష్యూరెన్సులు	..	...	,, ౧,౪౪,౬౪,౦౮,౮౦౭
మొత్తము రివిన్యూ	...	...	,, ౫౯,౬౦,౧౮,౯౮౩
మొత్తము వ్యయము	...	...	,, ౩౯,౮౪,౯౫,౪౮
పాలసీదార్లకు పేమెంటులాభములు (౧౯౩౧)	...	...	,, ౨౫,౦౯,౬౪,౯౪
ఈ అష్యూరెన్సు ప్రారంభించినది మొదలు పాలసీదార్లకు పేమెంట్లు లాభములు		...	౧,౬౫,౪౭,౫౨,౬౧౬
అధికము, సంభావ్యత, రిజర్వు	...	...	౫,౭౭,౮౧,౩౬౭
మొత్తము అప్పులు (చెల్లించిన కాపిటల్ స్టాకుకలసి	...	...	౧,౬౫,౩౯,౧౧,౬౬౦
అస్సెట్సు (౩౧ డిసంబరు ౧౯౩౧)		...	౧,౭౭,౧౭౯౩,౦౨౭
ఫండ్సు	..	...	౧,౬౩,౩౭,[illegible],౪౪౨

"పాలసీదార్లకు లాభములు చెల్లించినవిగాని, నియమించినవిగాని, మొత్తము రు౭,౧౩,౦౪,౪౫౧లు లేక సంవత్సర మొత్తమాదాయములోని ప్రియమం ౧౦౦కి ౨౦ కంటె హెచ్చని చెప్పవచ్చును. పై సంఖ్యలవలన, యీ నివేదిక చాలా బాగున్నది"

అన్ని జిల్లాలలో సమర్థులగు ఏజంట్లు కావలయు.

అన్ని వివరములకు:—

ఎ. కె హారస్
ఏపు ఏజంటు 2095 న్యూలిక్ స్ట్రీటు సికింద్రాబాదు

స్వదేశి స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశి కాగితములను స్టార్ ఆఫ్ ఇండియా పెన్సిల్లును, ప్రింటింగు ఇంకులు, మాస దొల్లప్పడు సాకుల మంకును, వ్యాపారస్థులకు యీ పుస్తకములపై వారి పేర్ల అచ్చొత్తించి యిచ్చెదము. పాఠశాలలనుండి జిల్లాల నుండివచ్చు ఆర్డర్లు జాగ్రత్తగా విచారించెద. ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులో జరుపవలెను.

ది డక్కన్ కమ్మర్షియల్ కోజల్లా
(మద్రాసు పెన్సిల్సు ఏజంట్లు)
గౌలిగూడ, హైదరాబాదు.

కొలంబియన్ ప్రెస

మావద్ద కొలంబియన్ ప్రెస్ విక్రయమునకు సిద్ధముగానున్నది. మంచి స్థితిలో యున్నది. చిన్నముద్రాక్షరశాల కుపయోగపడును. వెలయున్నగు వివరములకై దిగువ వారికి వ్రాయుడు.

మేనేజరు
గోలకొండపత్రిక
[illegible] (తూప్రబజారు
హైదరాబాదు

REG No M 45

RegNo.M.2135

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda power Press, Hyderabad and Edited by K. Balakrishna Reddy